
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త

శనివారం 23, డిసెంబర్ 2023 16 పేజీలు

గౌతమీనదిలో హంసవాహనంపై స్వామివారి విహారం
- తన్మయత్వంతో పులకరించిన భక్త జనం
- ప్రత్యేక ఆకర్షణగా బాణాసంచా పేలుడులు
- నేడు ఉత్తర ద్వార దర్శనం

భద్రాచలం, ప్రభాతవార్త : దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీ నుండి ప్రారంభమైన వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా శుక్రవారం ప్రధాన ఘట్టమైన తెప్పోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. గౌతమీనదిలో శ్రీసీతారామచంద్రస్వామి వారు విద్యుత్ దీపాలతో అలంకరించిన హంస వాహనం పైకి విహరించిన సన్నివేశం భక్తులను తన్మయత్వంతో పులకరింపజేసింది.

## శాస్త్రోక్తంగా రామయ్య..
# తెప్పోత్సవం



8 లో..



2వ పేజీలో...

# పతాక స్థాయికి ఇసుక వివాదం

- రూ.లక్షల సంపదకు రక్షణ ఎక్కడ
- సుప్రీం కోర్టు ఆదేశాలు బేఖాతర్
- ప్రభుత్వ మార్గదర్శకాలకు తిలోదకాలు
- పెసా చట్టానికి నిప్పు పెడుతున్నారు
- ఆకాశాన్నంటుతున్న ధరలు
- సామాన్యుడికి అందుబాటులో లేక అవస్థలు
- గాడితప్పిన వ్యవస్థను దారిలో పెట్టాలి



8వ పేజీలో...

## ధైర్యంగా ఎదుర్కొందాం.. అధైర్య పడొద్దు

- మళ్లీ విజృంభిస్తున్న కరోనా మహమ్మారి
- కరోనా కొత్త వేరియంట్‌తో కలకలం
- సర్కార్ దవాఖానాలో స్పెషల్ వార్డు
- భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా వెయ్యిపడకలతో ఐసోలేషన్ వార్డు ఏర్పాటు
- మాస్కులు తప్పనిసరి

## డ్రగ్స్ తయారీకి ఉపయోగించే 9.5 క్వింటాళ్ల పౌడర్ పట్టివేత

2వ పేజీలో...

హెరాయిన్ సైతం పట్టివేత? ■ అదుపులో ముగ్గురు వ్యక్తులు



# పతాక స్థాయికి ఇసుక వివాదం

అశ్వారావుపేట-ప్రభాతవార్త



ఇసుక దోపిడి-మాఫియా-ఇలాంటి శీర్షికలతో పత్రికలు తరచూ వార్తలు ప్రచురించడం మనకు నిత్యకృత్యం. గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో ఈ సమస్య రోజూ ఉన్నదే. అధికారులు., జర్నలిస్టులు వారి పని వారు చేస్తుంటారు. శ్యాండ్ అక్రమ రవాణా అనేది దానిదారిలో అది పోతూనే ఉంటుంది. ఇదొక ప్రహసనం అనేకన్నా క్రమేపీ సామాజిక రుగ్మతగా మారిందని చెప్పే సాహసం చేయవచ్చు. ఈ క్రమంలోనే అశ్వారావుపేట పట్టణ సమీపంలో శుక్రవారం ఉదయం పెద్దఎత్తున ఇసుకను రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పోలీస్ పట్టుకుని రెవెన్యూకి అప్పగించింది. తాము బతకొద్దా అని ట్రాక్టర్ల యజమానులు.,నిబంధనలకు లోబడి ఉండమని అదికారులు ఇలా పరస్పర విరుద్ధ వాదనలతో రోజూ సాగుతున్న సంఘర్షణలో భాగంగానే ఈరోజున ఈ పట్టుబడి. ఐతే ఇక దీనికంటూ ఒక చట్టబద్ధమైన ముగింపు ఉండదా., గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని సమస్త నిర్మాణాల్లో ప్రధానమైన ఈ ఎలిమెంట్ తెచ్చుకోవానికి ఉన్న రూల్స్ ఏమిటి ? అనే కోణంలో అసలెవ్వరూ ఆలోచించడం లేదు. అది తెలిస్తే తప్ప పరిష్కారం అవగతం కాదు. ఆ అంశంమీద ఒక విశ్లేషణ చేసి చూద్దాం.

**చట్టం చెబుతున్నదేమిటి ?**

తెలంగాణా రాష్ట్రం ఏర్పడ్డాక తెచ్చుకున్న జీ.ఎంఎస్ నెంబర్: 38/12.12.2014 ప్రకారం "ఇసుకను మొత్తం ఐదు రకాలుగా విభజించి" అందులో పల్లెలు-పట్టణాల పరిధిలోని వాగు వంకల్లో లభ్యమయ్యే ఇసుకను క్యాటగిరి-1, క్యాటగిరి-2 లుగా వర్గీకరించారు. దీనికి సీనరేజ్ ఉండదు. ప్రభుత్వ భవన నిర్మాణాలతో పాటుగా స్థానికుల ప్రైవేటు అవసరాలకు కూడా దీన్ని వాడుకోవచ్చని అనుమతించారు. కాకపోతే శ్యాండ్‌ని తీసేప్పుడు మిషనరీలు వాడరాదు. అంతేకాదు ఏ గ్రామ పరిధిలో అయితే దాన్ని సమీకరిస్తున్నారో అక్కడి అవసరాలకు మాత్రమే పరిమితం చేయాలి తప్ప, ఇతర ప్రదేశాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ రవాణా చేయకూడదు. ఇసుకలోని ఇతర క్యాటగిరిలు 3-4-5 ల మాదిరి దీనికి అధికారిక "రీచెస్" కూడదని పరోక్షంగా పేర్కొన్నట్లే లెక్క. కాబట్టి ఈ వాగువంకల్లో ఇష్టారాజ్యపు వ్యాపారం చేయరాదనేది సారాంశం. కాకపోతే 1-2 క్యాటగిరి ఇసుకకు కూడా ఏదోఒక విధానం లేకపోతే కష్టమనే ఆలోచనలతో.,తహశీల్దార్ కూపన్లు లేదా గ్రామ పంచాయతీల ఆదాయ మార్గాలని కొన్ని నిబంధనలు పెట్టుకుని ముందుకు వెళుతున్నాం. కానీ కొందరు వ్యక్తులు దీన్నిదాటి విచ్చలవిడిగా ఇసుకను తోడేసి లబ్ధి పొందాలని చూడటం మూలంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో మిగిలిన వాళ్ళంతా నష్టపోతున్నారు. ఇసుక చాలా ఖరీదైపోతున్నది. అంతేకాదు అతి చేయడం వల్ల రెవెన్యూ-పోలీస్ శాఖలు జోక్యం చేసుకుని చర్యలు తీసుకోక తప్పడంలేదు.

**సుప్రీం మార్గదర్శకాలు అమలు కావాలి :**

ఇసుక సేకరణ సమయంలో పాటించాల్సిన నిబంధనలను కఠినతరం చేయాల్సిందేనని సుప్రీంకోర్టు ఆదేశించింది. "దీపక్‌కుమార్ వర్సెస్ స్టేట్ ఆఫ్ హర్యానా" కేసులో ఎస్ఎల్‌పి నెంబర్లు 19628-19629/2011 కింద ఐఎ నెంబర్లు 12-13 ల్లో 2011 సంవత్సరంలో గౌరవ న్యాయమూర్తులు జస్టిస్ కెఎస్ రాధాకృష్ణ, జస్టిస్ చంద్రమౌళి, జస్టిస్ కెఆర్ ప్రసాద్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఐఎ ని అనుమతించింది. వారందులో చెప్పిందేమంటే వాగులు-సరస్సులు-నదులు-రిజర్వాయర్లలో పోగుపడ్డ ఇసుక తిన్నెల నుంచి శ్యాండ్ కలెక్షన్ సమయంలో విధిగా జీవవైవిధ్య (బయోడైవర్సిటీ) విధ్వంసం లేకుండా చూడాలన్నారు. అరణ్యాలమీద ఆధారపడి జీవించే పలు జాతులు(స్పెసెస్), అమూల్యమైన వృక్ష-జంతు జాతులు(ఫ్లోరా-ఫౌన్నా), ఆస్థిరమవకుండా ఖచ్చితమైన విధానాలు అవలంబించాలని సూచిస్తూ,' 'సాంకేతిక-శాస్త్రీయ-పర్యావరణ రక్షణాంశాలు-కేంద్ర పర్యావరణ అటవీశాఖల మౌలిక సూత్రాలు-కేంద్ర మైనింగ్ వారి 2010 మోడ్రన్ రూల్స్" ఈ విభాగాల ఆకాంక్షలన్నీ పూర్తిగా పరిగణలోకి తీసుకోవాలని ఖచ్చితంగా సుప్రీంకోర్టు వారు చెప్పడం జరిగింది.

**కానీ ఇవి అమలవుతున్నాయా ?**

అమలవ్వడం లేదనే చెప్పాలి. నిజానికి అశ్వారావుపేట మండల ఇసుక సమస్యనే గమనిద్దాం. ఇక్కడ జరుగుతున్న ఇసుక లావాదేవీలన్నీ 80శాతానికి పైగా గిరిజన ప్రాంతాల్లోనివే. సేకరణ అంతా ట్రైబల్ ఏరియాలోనే సాగుతున్నది. జీఒ 38లో చెప్పినట్లుగా "పెసా" చట్టపరిధిలోనే ఇక్కడ శ్యాండ్ కలెక్షన్ జరగాలని స్పష్టం చేశారు. పంచాయతీ ఎక్స్‌టెన్షన్ టు షెడ్యూల్డ్ ఏరియా (పెసా) 1996-2011 అలానే వాల్టాచట్టం-2004 కి అనుసరించి గిరిజన ప్రాంతాల్లో ఇసుక సేకరణ జరగాలని పొందుపరిచారు. ఎప్పుడో ఓ సారి ఎక్కడో ఒకసారి ఇవి గుర్తొస్తాయి తప్ప, తత్తిమాదంతా నిబంధనలకు విరుద్ధంగానే నడుస్తున్నది. ఇదే చట్టం లో దానికి ఓ పేరు పెట్టారు. "దోపిడి" అనే పదాన్ని ఇంగ్లీష్‌లో వాడారు. ఎక్స్‌ప్లాయిటేషన్ అనేశారు. మనం కూడా ఈ సందర్భంగా అశ్వారావుపేటలో ఇసుక దోపిడీ అనేస్తే చాలామంది పేద ట్రాక్టర్ యజమానుల మనోభావాలు దెబ్బతింటాయి. అందువల్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ చట్టాలు, అత్యున్నత న్యాయస్థానాల తీర్పులు- ఇవన్నీ క్షేత్ర స్థాయిలో పూర్తిగా అమలు చేయలేకున్నా, స్థానిక సర్దుబాట్లు అనివార్యం కాబట్టి.,రెవెన్యూ-పోలీస్ శాఖలు సమన్వయంతో ఇసుక సేకరణ విక్రయాలను క్రమబద్ధీకరించి సగటు వినియోగదారుడికి ధరలు అందుబాటులో ఉండే విధానం ఆదేదైనా అమలు చేస్తే సమాజానికి మంచిది. ఇలా తరచూ ట్రక్కుల వారు అక్రమంగా తేవడం, అధికారులు సీజ్ చేయడం వంటి ప్రహసనాలు ఇంకా ఎంతకాలం. మహా నదుల్లో లభ్యమయ్యే క్యాటగిరి 3-4-5 క్వాలిటీ శ్యాండ్‌కి ఎలాగూ "ఆక్షన్" విధానం ఉంటుంది. అలాంటిది మరి ఇక్కడ ఉండకూడదని చట్టమే చెప్పింది కదా.

# యువత అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలి

**జిల్లా క్రీడలు, యువజన సర్వీసుల శాఖ అధికారి సునీల్ రెడ్డి**

**ఖమ్మం,డిసెంబర్ 22, ప్రభాతవార్త :**

యువత అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని జిల్లా క్రీడలు, యువజన సర్వీసుల శాఖ అధికారి సునీల్ రెడ్డి అన్నారు, శుక్రవారం స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో జిల్లా క్రీడల, యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవాలను క్రీడలు, యువజన సర్వీసుల శాఖ అధికారి,జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం.ఎ గౌస్ తో కలిసి, స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , జిల్లాకు చెందిన యువ కళాకారులకు సామూహిక ప్రదర్శనలు జానపద నృత్యం (సమూహం), జానపద నృత్యం (సోలో), జానపద గేయాలు (సమూహం), జానపద గేయాలు (సోలో), వ్యక్తిగత ప్రదర్శనలు వ్యాస రచన, పోస్టర్ తయారీ, వక్తృత్వ పోటీ, ఫోటో గ్రఫీ లలో పోటీలు నిర్వహించడం జరిగిందని, విజేతగా నిలిచి ప్రథమ స్థానం పొందిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. యువజనులు కళారంగంలో రాణించి ప్రజలను చైతన్యపరుస్తూ జిల్లాను అన్ని రంగాలలో ముందంజలో ఉంచేందుకు కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం చేపడుతున్న అనేక కార్యక్రమాలు, పథకాలను గ్రామీణ స్థాయి నుండి అర్హత గల వారు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని, ఉన్నతమైన లక్ష్యాన్ని ఎంచుకొని సాధించేలా తోటి యువజనులను ప్రోత్సహించాలని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి జిల్లాకు మంచిపేరు తీసుకువచ్చేలా కళారంగంలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల అధ్యక్షులు ఉమాశంకర్, మాజీ అధ్యక్షులు వెంకటరమణ, డిఆర్ఎస్ అకాడమీ చైర్మన్ సతీష్, ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు సుధీర్, అథ్లెటిక్, వాలీబాల్, టిటి కోచ్‌లు గౌస్, అక్బర్, మూర్తి అధికారులు, యువజన కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల్లో శ్రీనివాస్ రామానుజన్ జన్మదినోత్సవ వేడుకలు

**-అబ్బురపరిచిన గణిత ప్రాజెక్టు అంశాలు**

**భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త:**



భారతదేశానికి చెందిన అపర గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల నందు గణిత శాస్త్ర వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్ మాగంటి శ్రీనివాస వరప్రసాద్, మాగంటి రమేష్‌బాబు, జూనియర్ కాలేజీ అధ్యాపకులు ఎండీ.బషీర్ ప్రారంభించారు. అనంతరం రమేష్ బాబు, బషీర్ బాబు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. రామానుజన్ గణితంలో సాధించిన విజయాలను గణిత శాస్త్ర అభివృద్ధికై చేసిన కృషిని వివరించారు. కావున కఠోర తపస్సుతో మనిషి అనుకున్నది సాధించగలడని, దానికి శ్రీనివాస రామానుజన్ నిదర్శనమని విద్యార్థులకు సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు వృత్త, త్రిభుజ, దీర్ఘ చతురస్రాకారంలో నిలువని అబ్బురపరచారు. విద్యార్థులు చేసినటువంటి పాలిగన్స్ నమూనాలు, పైథాగరస్ సిద్ధాంతం, ప్రొబబిలిటి, స్టాటిస్టిక్స్, వాస్తవ సంఖ్యలు, వైశాల్యలు, చుట్టుకొలత, త్రికోణమితి, సంభావ్యత మొదలైన అంశాలపై ప్రాజెక్టులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆత్మసాక్షిగా టీబీజీకేఎస్‌ను గెలిపించండి

**- సింగరేణిని కాపాడి కేసీఆర్... హక్కులను సాధించింది టీబీజీకేఎస్**

**- టీబీజీకేఎస్‌ను గెలిపించుకుంటేనే కార్మికులకు న్యాయం జరుగుతుంది**

**- కార్మికుల పక్షాన నిలబడే ఏకైక సంఘం టీబీజీకేఎస్**

**- టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కవిత**

**కొత్తగూడెం, డిసెంబర్ 22 – ప్రభాతవార్త:**



సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) పోటీ చేస్తుందని ఆ సంఘం గౌరవ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఈ మేరకు కవిత శుక్రవారం రోజున ఒక ప్రకటనలో తెలియజేశారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో సంస్థ కోసం, కార్మికుల సంక్షేమం కోసం చేసిన పనులను చూసి కార్మికులు ఆత్మసాక్షిగా ఆలోచించి ఓటేసి టీబీజీకేఎస్ విజయాన్ని గెలిపించాలని పిలుపునిచ్చారు. సింగరేణి సంస్థ ఎదుగుదలకు, సంస్థను లాభాల బాట పట్టించుకునేందుకు, కార్మికుల సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం ఎనలేని కృషి చేసిందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ హయాంలోనే కేసీఆర్ దాదాపుగా 20 వేల డిపెండెంట్ ఉద్యోగాలు ఇచ్చి యువతకు ఉపాధి కల్పించారని వివరించారు. డిపెండెంట్ ఉద్యోగం వద్దనుకుంటే ఆ కుటుంబానికి రూ.25 లక్షలు చెల్లించాలన్న ఉదారమైన నిర్ణయాన్ని కేసీఆర్ తీసుకున్నారని ప్రస్తావించారు. కోలిండియా సంస్థలో సైతం లేని విధంగా కారుణ్య నియామకాల ద్వారా సింగరేణిలో మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందని స్పష్టం చేశారు. కార్మికుల కోసం గతంలో ఎప్పుడూ లేనన్ని సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి సింగరేణిని కష్టాల నుంచి కాపాడిన బీఆర్ఎస్ అనుబంధ టీబీజీకేఎస్‌ను ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

# డ్రగ్స్ తయారీకి ఉపయోగించే 9.5 క్వింటాళ్ల పౌడర్ పట్టివేత

**తల్లాడ, డిసెంబర్ 22, ప్రభాతవార్త**



మండల పరిధిలోని నర్సరావుపేట వద్ద ఉన్న టీఎస్ఐపీసీ ఆధీనంలో ఉన్న ఫ్యాక్టరీలో వైరా ఏసీపీ ఎంఎ రెహమాన్ కొత్తగూడెం, మహబూబాబాద్ పోలీస్ ఇన్‌స్పెక్టర్లు దాడి చేసి డ్రగ్స్ తయారీకి ఉపయోగపడే 9.5 క్వింటాళ్ల పౌడర్‌ను స్వాధీనం చేసుకున్నారు. గతంలో ఈ ఫ్యాక్టరీలో రసాయనాలు తయారు చేస్తుండగా దాని వ్యర్థాలు పంట పొలాల్లోకి వెళ్లగా పంటలు కూడా ఎండిపోయి తాగునీటిలో కూడా వ్యర్థపదార్థాలు కలిసి ప్రమాద స్థాయిలో చేరగా గ్రామస్తులు ఆందోళన చేయగా ఫ్యాక్టరీని మూసేసారు. తాజాగా నాలుగు రోజుల క్రితం ఎలాంటి అనుమతులూ లేకుండా ఫ్యాక్టరీలో డ్రగ్స్‌తయారు చేస్తున్నారని సమాచారం రాగా డీసీపీ, వైరా సీఐ, తల్లాడ ఎస్సైతో పాటు 20 మంది సిబ్బంది దాడి చేసి డ్రగ్స్ తయారు చేసే పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. గత వారం రోజుల క్రితం హైదరాబాద్‌లో డ్రగ్స్ పట్టుకున్న సంఘటనలు నర్సరావుపేట నుంచే డ్రగ్స్ అక్కడకు తీసుకెళ్లారనే ప్రచారం జరుగుతుంది. పోలీసుల కళ్లుగప్పి డ్రగ్స్ తయారు చేస్తున్నారా.. పోలీసు అధికారుల నిర్లక్ష్యంతో డ్రగ్స్ తయారు చేస్తున్నారో వేచి చూడాల్సి ఉంది.కాగా ఈ ఘటనలో ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

**హెరాయిన్ పట్టివేత?**

డ్రగ్స్ తయారు చేస్తున్న ఫ్యాక్టరీలో హెరాయిన్ కూడా పట్టుకున్నట్లు తెలిసింది. పోలీసులు మధ్యాహ్నం నుంచే కాటన్ పార్క్ సమీపంలో ఉన్న కెమికల్ ఫ్యాక్టరీలో బయటి వ్యక్తులను లోపలికి రానీయకుండా 8గంటలకు పైగా సోదాలు చేసి కనీసం మీడియాకు కూడా సమాచారం ఇవ్వకపోవడంలో ఆంతర్యం ఏమిటో అంతుపట్టడం లేదు. ఈ ఫ్యాక్టరీలో హెరాయిన్ కూడా భారీ మొత్తంలో స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది.

# నేడు వైకుంఠ ఏకాదశి పర్వదినం

## వైకుంఠ ఏకాదశి ప్రాముఖ్యత

### భక్తులకు ఉత్తరద్వార దర్శనప్రాప్తి

వైరా,డిసెంబర్22,ప్రభాతవార్త: వైరా కోదండ రామాలయంలో, మండలంలోని గొల్లపూడిలోని శ్రీపులిగొండ



లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో వైరా హరిహర అయ్యప్ప క్షేత్రం, షిరిడి సాయిబాబా మందిరంతో పాటుగా అన్ని రామాలయ దేవాలయాల్లో శనివారం తెల్లవారుజామున మూడు గంటల నుండి స్వామి వారికి పంచామృత, పంచసూక్త స్వప్న తిరుమంజనం అభిషేకం, ఉదయం 5గంటలకు విశేష పుణ్యప్రద వైకుంఠ ఉత్తర ద్వార దర్శనం వైకుంఠనాధులు



శ్రీలక్ష్మీనారాయణస్వామి పవళించిన రీతిగా శేషపాన్పుపై, గరుడ వాహన కొలువు ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకొని మోక్షప్రాప్తి, రామాలయాల్లో తీర్థప్రసాదము స్వీకరిస్తారు. విశిష్టత ఏమిటంటే ముక్కోటి ఏకాదశి వైష్ణవులు మోక్షాద్ ఏకాదశి అని పిలువపడే ఈ పవిత్రమైన రోజు విష్ణు భక్తులైన వైష్ణవులు విష్ణువు యొక్క దివ్య నివాసమైన వైకుంఠానికి ప్రవేశ ద్వారం విస్తృతంగా తెరిచి ఉంటుందని నమ్ముతారు. ఈ శుభ సందర్భాన్నిపురస్కరించుకొని ప్రపంచవ్యాప్తంగా ఉన్న విష్ణు దేవాలయాల్లో వివిధ ఆచారాలు, వేడుకలు నిశితంగా నిర్వహించబడతాయి. వీటిలో వేదాలు నాళయిర దివ్యప్రబందం, శ్రీవైకుంఠ గద్యం వంటి పవిత్ర గ్రంధాల నుండి ప్రత్యేక ప్రార్థనలు ఉన్నాయి. వైకుంఠ ద్వార పూజ ప్రాకరోత్సవం ఊయల పూజ యజ్ఞలు ఉపన్యాసాలు ప్రసంగాలు అన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. దశమి పిలవడే ఆచార ఆచారానికి ముందు రోజు వైకుంఠ ఏకాదశి వ్రతంలోపాల్గొనేవారు మధ్యాహ్నం భోజనం మాత్రమే తీసుకోవాలని సూచించారు. ఏకాదశి నాడు మరుసటి రోజు



వారుపూర్తి ఉపవాసం పాటించాలి. విష్ణుపై దృష్టి కేంద్రీకరించిన ప్రార్థనలు, ధ్యానం కోసం తమ సమయాన్ని వెచ్చించాలి. వైకుంఠ ఏకాదశి వైకుంఠంలో 11వ రోజున కూడా పిలుస్తారు. ఇది హిందూ సంప్రదాయాల్లో అపారమైన ప్రాముఖ్యతను కలిగి ఉంది. ఈ సందర్భాన్ని వైష్ణవులు విశిష్టమైన ఏకాదశిగా జరుపుకుంటారు. ఆసక్తికరంగా ఇది మోక్షద ఏకాదశి యొక్క ఆచారం ధను యొక్క సౌర మాసం యొక్క వృత్తి చెందుతున్న చంద్రపక్ష సమయంలో జరుగుతుంది.

## నేరాలు-దారుణాలు

## తేనేటి విందులో పాల్గొన్న మదన్‌లాల్



వైరా,డిసెంబర్22,ప్రభాతవార్త: వైరా మండలం సిరిపురం గ్రామంలో శుక్రవారం వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ కామినేని శ్రీనివాసరావు ఇంట్లో జరిగిన తేనేటి విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడున్న బిఆర్ఎస్ నాయకులతో బానోతు మదన్‌లాల్ ముచ్చటించారు. ప్రతి కార్యకర్తకు నేను బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా మండల, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మద్దెల రవి, మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, డాక్టర్ కాపా మురళీకృష్ణ, మోరంపూడి బాబు, సిరిపురం ఎంపిటిసి మట్టూరి కృష్ణారావు, పర్చూరి రామారావు, మాదినేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, మేడూరి రామారావు, ఏదునూరి శ్రీనివాసరావు, మరికంటి శివ, అయినాల కనకరత్నం, అయోధ్య, రంగా, దాసరి శ్రీనివాసరావు, మేదరమెట్ల రాము, హనుమకొండ రమేష్, గుజ్జర్లపూడి దేవరాజు, వల్లెపు రాము, బత్తుల లింగారావు, బత్తుల వెంకటేష్, యండ్రాతి గోపాలరావు, పుచ్చకాయల బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీశ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు

వైరా,డిసెంబర్22,ప్రభాతవార్త: స్థానిక వైరాలోని మధు విద్యాలయంలో శ్రీశ్రీనివాసర రామానుజన్ జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్ణయించిన జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా పాఠశాలలో స్టూడెంట్ నేను కార్పొరేటర్‌ని నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా శ్రీనివాసరామానుజన్ చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి వీరభద్రరావు గణిత ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి భారతదేశానికి చెందిన 20వ శతాబద్దపు గొప్ప గణిత శాస్త్రవేత్తలో ఒకరిని సంఖ్యల విశేష ఘనతలను సిద్ధాంతాలను గణనీయమని కృషి చేశారని, భిన్నాల శ్రేయస్సు పై పనిచేయడాన్ని వారి యొక్క



చరిత్రను విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులు తయారు చేసిన గణిత ప్రదర్శనలను వర్కింగ్ విద్యార్థుల యొక్క ప్రతిభ గణనీయమన్నారు. ఈ నమూనాలను వీక్షించుటకు విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం గణిత శాస్త్రం పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ



కార్యక్రమంలో ఉపాధ్యాయ హక్కులు మల్లెంపాటి ప్రసాద్, కరస్పాండెంట్ రంజిత్, కోశాధికారి రంజిత్, కోశాధికారి నర్మద, డివిఆర్ శారీ రాంబాబు, రాజేంద్రప్రసాద్, సౌజన్య, గణిత అధ్యాపకులు ఉపాధ్యాయులు ఎస్.శ్రీనివాసరావు, రవి, లలిత, సంపూర్ణ, అనిత, పాల్గొన్నారు.

## వైరా మున్సిపాలిటీలో పర్యటించిన బానోతు మదన్‌లాల్



వైరా,డిసెంబర్22,ప్రభాతవార్త: వైరా మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో గుగులోతు వారి రిసెప్షన్‌లో పాలొనగన్న మదన్‌లాల్‌నూతన దంపతులు దుర్గాప్రసాద్, బిందు బ్రత్యూషలను ఆశీర్వదించారు. 8వ వార్డులో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన నందిగామ మనోహర్‌ను శుక్రవారం వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ పరామర్శించారు. అనంతరం వాసవి కళ్యాణ మండపంలో జరిగిన యండ్రపూడి రామచంద్రరావు దశదిన కార్యక్రమంలో పాల్గొని రామచంద్ర చిత్రపటానికి నివాళులు అర్పించారు. రెండో వార్డులో ఓర్సు వెంకటనారాయణ చనిపోయిన విషయం తెలుసుకొని అక్కడికి వెళ్లి వెంకటనారాయాణ భౌతికఖాయం వదనద పూలమాల వేసి నివాళులు అర్పించారు. మదన్‌లాల్ వెంట వైరా మండల, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మద్దెల రవి, మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, డాక్టర్ కాపా మురళీకృష్ణ, వనమా విశ్వేశ్వరరావు, మాదినేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, భూమాత కృష్ణమూర్తి, మరికంటి శివ, వజినేపల్లిచక్రవర్తి, కొణతాలపల్లి సుబ్బారావు, ఆదూరి ప్రేమ్‌కుమార్, నూకల ప్రసాద్, నూకల వాసు, యండ్రపూడి శంకర్, మిట్టపల్లి కిరణ్‌కుమార్, మూల దుర్గా, వల్లెపు రాము, పాముల వెంకటేశ్వర్లు, బత్తుల లింగారావు, బత్తుల వెంకటేష్, యండ్రాతి గోపాలరావు, దాసరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## శుభకార్యాల్లో గోపూజలు చేస్తారు

వైరా,డిసెంబర్22,ప్రభాతవార్త: శుభకార్యాల్లో గోపూజల అనంతరం మిగతా కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని అంతటి విలువ గోవులకు ఉందని అనాది నుండి ఆచారాన్ని పాటిస్తున్నారని పురాణ గ్రంధాల్లో కూడా గోవుల గురించి గొప్పగా చెప్పబడిందని అటువంటి గోవుల రక్షణ మనపై ఉందని లయన్స్‌క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అఆన్నరు. స్థానిక వేద పాఠశాల వద్ద ఉన్నటువంటి గోశాలకు గోవుల సంరక్షణార్ధం మిట్టపల్లి నాగేశ్వరరావు, కృష్ణవేణి పెళ్లిరోజును పురస్కరించుకొని గోశాలకు




అవసరమైన తౌడును వేద పాఠశాల గురువుల సమక్షంలో అందించడమైంది. మరో కార్యక్రమంలో తాటిపూడి ప్రాథమిక పాఠశాల నందలి విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేకంగా మజ్జిగతో తయారు చేయించిన జావను అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, కట్ల సురేష్, చింతోజు సీత, కన్యదారి హనుమాయమ్మ, శ్రీనివాసరావు, వేద పాఠశాల గురువులు, కుమారస్వామి, రాధిక, పి.రామారావు, చెరుకూరి వాసవి, శిష్య బృందం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల రాస్తారోకో

బయ్యారం డిసెంబరు22 ప్రభాతవార్త: పార్లమెంటులో కూటమి యంపిలను అప్రజాస్వామికంగా సస్పెండ్ చేయడాన్ని వ్యతిరేకిస్తూ మండలకేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లోనిజాతీయరహదారిపై కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు శుక్రవారం దర్నా రస్తారోకో చేశారు. కేంద్రంలో బిజెపి మొండి వైఖరి నశించాలని నినాదాలు చేశారు. ఈరస్తారోవల్ల వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది ఈ కార్య క్రమంలో మండల నాయకులు ప్రజాప్రతినిదులు బారిగా పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనుల అక్రమాలపై విచారణ చేపట్టాలి

మరిపెడ,డిసెంబర్22,ప్రభాతవార్త: మహాత్మగాంధీ జాతీయ ఉపాధిహామి పనులలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి అందుకు బాధ్యులైన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాణాల రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మున్సిపాలిటి కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎండా, వానలను లెక్కచేయకుండా కాయకష్టం చేసే నిరుపేదల పొట్టలు కొట్టి వారి సొమ్మును కాజేసిన ఉద్యోగులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధిహామి పనుల సర్వేను తూతూ మంత్రంగా నిర్వహించడం అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం అన్నారు. వ్యవసాయ కూలీలకు న్యాయం జరిగే వరకు వ్యవసాయ కార్మిక సంఘం అండగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో భాస్కర్, ఎల్.ఎస్ నాయక్, వెంకన్న, వీరన్న పాల్గొన్నారు.




# కన్నుల పండువగా పర్ణశాలలో తెప్పోత్సవం

**-గౌతమీనదిలో హంసవాహనంపై**

**స్వామివారి జలవిహారం**

**-జై శ్రీరామ్ జైజై శ్రీరామ్ అనే**

**నినాదాలతో మారుమ్రోగిన నదీ తీరం**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్స వాలల్లో భాగంగా దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీసీతారామచంద్రస్వామి వారు శుక్రవారం గౌతమీనదిలో హంసవాహనంపై జలవిహారం చేశారు. స్వామి వారి తెప్పోత్సవ కార్యక్రమం కన్నులపండువగా జరిగింది. తొలుత శ్రీసీతారామచంద్రస్వామి వారి ఉత్సవవిగ్రహాలను దేవాలయం నుండి పల్లకీపై మేళతాళాలు, భజాభజంత్రీలు, వేదమంత్రాలు, కోలాటాల మధ్య పర్ణశాల దేవాలయం పక్కనే ఉన్న గోదావరి నదీ తీరానికి పల్లకీపై తోడ్కొని వచ్చారు. విద్యుత్ దీపాలతో అలంకరించిన హంస వాహనంపైకి ఉత్సవమూర్తులను కూర్చోబెట్టి నదీ హారతిని ఇచ్చి శాస్త్రయుక్తంగా గోదావరి నదిలో ఐదు పర్యాయాలు హంస వాహనంపై స్వామి వారిని జలవిహారం చేయించారు. వేదపండితులు మంత్రోచ్ఛరణాల నడుమ తెప్పోత్సవ కార్యక్రమాన్ని శాస్త్రయుక్తంగా నిర్వహించారు. జలవిహారం అనంతరం స్వామి వారికి హారతిని ఇచ్చి పల్లకీపై దేవాలయంలోనికి తోడ్కొని వెళ్ళారు. స్వామి వారి తెప్పోత్సవాన్ని



తిలకించేందుకు పర్ణశాలకు వచ్చిన భక్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు తిలకించి జై శ్రీరామ్ జైజైశ్రీరామ్ అంటూ నినాదాలతో గోదావరి నదీ తీరం మారుమ్రోగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా పుష్కరఘాట్‌లను అధికారులు శుభ్రపరిచి హంస వాహనాన్ని అందమైన విద్యుత్ దీపాలతో అలంకరించి స్వామి వారి జలవిహారానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడంతో తెప్పోత్సవ కార్యక్రమం కన్నులపండుగగా జరిగింది. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్, మణుగూరు ఎంపీడీవో చంద్రమౌళి, దుమ్ముగూడెం ఇంచార్జ్ ఎంపీడీవో జీ.ముత్యాలరావు, సీఐ దోమల రమేష్, చర్ల తహసిల్దార్ అనంతరామకృష్ణ, దేవాలయ అధికారులు ఏఈవో శ్రావణ్‌కుమార్, అనిల్‌కుమార్, ఆలయ సూపరింటెండెంట్ కిషోర్, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, పర్ణశాల గ్రామపంచాయతీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి, ఇరిగేషన్ శాఖ ఏఈ రాజ్ సుహాస్, పలువురు అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఆర్ఐలు ఆదినారాయణ, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

**-కంటికి రెప్పలా పహారా కాసిన గజ ఈతగాళ్ళు :**

దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో వైకుంఠ ఏకాదశి అధ్యాయనోత్సవాలల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం నిర్వహించిన శ్రీసీతారామచంద్రస్వామి వారి తెప్పోత్సవ కార్యక్రమం సందర్భంగా ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గజ ఈతగాళ్ళు కంటికి రెప్పలా గోదావరి నదిలో కాపలా కాస్తూ భక్తులకు గోదావరి నదిలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఏర్పాటు చేసిన గజ ఈతగాళ్ళు తమకు అప్పగించిన బాధ్యతలను బాధ్యతాయుతంగా నిర్వహించారు. ఇరిగేషన్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఏఈ రాజ్‌సుహాస్ 20 మంది గజ ఈతగాళ్ళను సిద్ధపరిచి గోదావరి వద్ద సిద్ధం చేసి భక్తులకు గోదావరి నదిలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా పహారా కాసారు. అలాగే స్వామి వారి తెప్పోత్సవ కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు తమ వంతు కృషి చేశారు. ఇరిగేషన్ సిబ్బంది పి.టి ఎం.డి.మస్తాన్‌వలీ, డి.రాజేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఎల్.వెంకటేశ్వర్లు రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రామానుజన్ జయంతి సందర్భంగా గణిత శాస్త్రంలో రామానుజన్ తీసుకువచ్చిన విజయాలను విద్యార్థులకు వివరించారు. గణిత అధ్యాపకుడు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి మల్లెల శ్రీనివాస్ మాట్లాడుతూ .. అతి చిన్న వయస్సులో శ్రీనివాసరామానుజన్ పేరు ప్రఖ్యాతలు గడించారని, ఆయనను ఆదర్శంగా తీసుకుని విద్యార్థిని, విద్యార్థులు విద్యలో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకత, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు మృతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని తూరుబాక గ్రామసమీపంలో గత రెండు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన దుమ్ముగూడెం మండలం మహాదేవపురం గ్రామానికి చెందిన సోంది రాజు (24) అనే యువకుడు చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. మృతుడు సోంది రాజు మరో ఇద్దరు యువకులు భద్రాచలం నుండి లక్ష్మీనగరం వైపు ద్విచక్రవాహనంపై వస్తుండగా దుమ్ముగూడెం మండలం తూరుబాక గ్రామం వద్ద ద్విచక్రవాహనం అదుపుతప్పి కింద పడగా ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. అందులో సోంది రాజుకు తలకు తీవ్రగాయాలు అవ్వడంతో గత రెండు రోజులుగా ఖమ్మంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. యువకుడు మృతితో స్వగ్రామం మహదేవపురంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ఘనంగా నిర్వహించిన మ్యాథ్స్ డే

చర్ల ప్రభాతవార్త:



గురుదేవ్ విద్యాలయం నందు శుక్రవారం గణిత దినోత్సవం ఘనంగా జరుపుకు న్నారు. మొదటగా ప్రధానో పాధ్యాయులు గిరి, అకడమిక్ కో ఆర్డినేటర్ సుబ్రహ్మణ్యం శ్రీనివాస రామానుజం చిత్రపటానికి పుష్పాలంకరణ చేశారు. గణిత దినోత్సవాన్ని మ్యాథ్స్ హెచ్ఓడీ బి.మేఘన, గణిత బోధన సిబ్బంది పి.స్వాతి, మౌనిక, నిఖిత, ఇందిరా, భార్గవి విద్యార్థులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. సుమారుగా 200 మంది విద్యార్థులు 80 ప్రాజెక్ట్ వర్క్స్‌ను ప్రదర్శించారు. గణిత బోధన సిబ్బందిని, విద్యార్థులను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు గిరి, అకడమిక్ కో ఆర్డినేటర్ సుబ్రహ్మణ్యం అభినందించారు.

## ప్రైవేట్ ఫైనాన్స్ దారుల మీద కఠిన చర్యలు తీసుకోవాలి

చర్ల ప్రభాతవార్త:

ప్రైవేట్ ఫైనాన్స్ దారుల మీద కఠిన చర్యలు తీసుకోవాలని, వారందరిని వెంటనే అదుపులోకి తీసుకోని విచారించి బాధితులకు తగు న్యాయం చేయాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారి జూనియర్ అసిస్టెంట్ షాలినికి వినతి పత్రం సమర్పించారు. గ్రామాలలో నిత్యం కూలీ పని చేస్తూ అరకొర వసతులతో బతుకుతున్న మధ్య తరగతి కూలీ రైతులను లక్ష్యంగా చేసుకొని అధిక వడ్డీలు వసూలు చేస్తూ వారి జీవితాలతో చెలగాటమాడుతున్న చర్ల మండలంలోని స్థానిక, ఆంధ్ర ఫైనాన్స్ దారులు ఇచ్చిన ఫైనాన్స్ రుణాలు మాఫీ చేయాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ భద్రాచలం డివిజన్ నాయకులు ముసలి సతీష్ అన్నారు. దీనిపై తక్షణమే స్పందించి స్థానిక రెవెన్యూ అధికారులు వ్యాపారుల మీద కఠిన చర్యలు తీసుకోవాలని వారన్నారు. గతంలో ఈ సమస్య మీద అనేకమంది వ్యాపారులు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు ఉన్నాయని, అయినా కూడా అధికారులు స్పందించకపోవడంతో వ్యాపారులు పెచ్చిరేగిపోయి అధిక వడ్డీలు వసూలు చేస్తూ గ్రామాలలో అవ విపరీతమైన వడ్డీలు వసూలు చేస్తున్నారు. అధికారులు స్పందించకపోతే జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని అధికారులను హెచ్చరించారు. వ్యాపారుల దగ్గర ఫైనాన్స్‌లు తీసుకొని ఉంటే కట్టని అవసరం లేదని పిలుపునిచ్చారు. అవసరం అయితే ఆ వ్యాపారుల లిస్ట్ విడుదల చేస్తామని అప్పటికైనా స్పందించకపోతే ఆమరణ నిరాహార దీక్షలకు సిద్ధమవుతామని సతీష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చిరిగిడి నరేష్, బాను, ప్రకాష్, సమ్మక్క, బాయమ్మ, రామలక్ష్మి, రాణి, రాజ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## పైరవీలు చేసే దళారీలను నమ్మవద్దు

**-ఫ్రెండ్లీ పోలీసింగ్ భద్రాద్రి జిల్లా పోలీసుల లక్ష్యం**

**-చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించం**

**-ప్రజలు సమస్యలపై తమను నేరుగా కలువ వచ్చు**

**-చర్ల సిఐ బి.రాజగోపాల్**

చర్ల ప్రభాతవార్త:




తమ పబ్బం గడుపుకు నేందుకు కొంతమంది మధ్య దళారీలు ప్రజలను మాయమాటలతో మోసం చేస్తూ పైరవీలు చేస్తున్నారని, అటువం టివారిని నమ్మవద్దని, ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా వచ్చి తమ వద్ద సమస్య పరిష్కరించుకోవాలని చర్ల సిఐ బి.రాజగోపాల్ వెల్లడించారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ.. మండలంలో అన్ని వర్గాలకు చెందిన ప్రజలకు ఏమైనా సమస్యలు ఏర్పడి పోలీస్ స్టేషన్‌కు రావలసిన అవసరం ఏర్పడితే దళారులను ఆశ్రయించవద్దని, నేరుగా తమను కలిసి సమస్యలు విన్నవించుకోవచ్చని సూచించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ జి.వినీత్, ఓఎస్‌డిటి సాయి మనోహర్, భద్రాచలం ఏఎస్‌పి పరితోష్ పంకజ్ ఆధ్వర్యంలో మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు తాము, తమ సిబ్బంది కట్టుబడి పని చేస్తున్నామని, ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణలో తమ సేవలు వినియోగించుకోవాలని కోరారు. కొంతమంది వ్యక్తులు పోలీస్ స్టేషన్‌లో పైరవీలు చేస్తామంటూ ప్రజలను మభ్యపెడుతూ దళారీలుగా అవుతారమెత్తారని తమ దృష్టికి వచ్చిందని, అటువంటివారు తమ పద్ధతులు మార్చుకోకపోతే చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వెనకాడేది లేదని హెచ్చరించారు. అలాగే మండలం పూర్తి ఏజెన్సీ ప్రాంతం కావడంతో కొంతమంది వ్యక్తులు మావోయిస్టు కార్యకలాపాలకు సహాయ సహకారాలు అందిస్తూ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు తమకు సమాచారం ఉన్నదని, ఇప్పటికైనా వారిలో మార్పు రాకపోతే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలతో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సమస్యలపై తమ దగ్గరికి వచ్చిన ప్రజలను కుటుంబ సభ్యుల వలె, ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతీ ఒక్కరూ నేరుగా తమని కలిసి సమస్య విన్నవించుకోవచ్చని సూచించారు. ఎస్సైలు టివిఆర్ సూరి, నర్సిరెడ్డి, వెంకటప్పయ్య పాల్గొన్నారు.

# ఎవరికి వారే.. యమునా తీరే...

- పెనుబల్లి తహశీల్దార్ కార్యాలయంలో అధికార మధ్య సమన్వయ లోపం..
- తహశీల్దార్‌కు సహకరించని సిబ్బంది...
- డిపార్ట్‌మెంట్ పరంగా అనుభవం లేకపోవడంతో అయోమయంలో తహశీల్దార్..
- సహకార శాఖలో మాత్రమే అనుభవం ఉండటంతో రెవెన్యూపై పట్టులేని తహశీల్దార్..

పెనుబల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త




పెనుబల్లి మండల తహశీల్దార్ కార్యాలయంలోని సిబ్బంది పనితీరు ఎవరికి వారే.. యమునా తీరే.. అనే చందాన ఉంది. ఎన్నికల ప్రక్రియలో భాగంగా గత నాలుగు నెలల క్రితం తహశీల్దార్‌గా పనిచేసిన రమాదేవి బదిలీపై వెళ్ళటంతో నాటి నుండి నేటి వరకు పెనుబల్లి తహశీల్దార్ కార్యాలయంలో భూ సమస్యల పరంగా, రెవెన్యూ రికార్డుల పరంగా ప్రజలకు అందిన సేవలు అంతంత మాత్రమే. రమాదేవి బదిలీ అయి రాజేంద్రకుమార్ అనే సీనియర్ ఉద్యోగి కొత్తగూడెం నుంచి రావడం, అతను వయస్సు రీత్యా, అనుభవం రీత్యా తహశీల్దార్‌గా ఉండలేనని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి నెలకే బదిలీపై వెళ్ళారు. రాజేంద్ర కుమార్ బదిలీ అనంతరం కలెక్టరేట్‌లో పనిచేస్తున్న సుధీర్ బదిలీపై పెనుబల్లి రాగా కలెక్టరేట్‌లో పనిచేసిన అనుభవం, రెవెన్యూ రికార్డుల పరంగా అనుభవం ఉన్న తహశీల్దార్ సుధీర్ తాను పనిచేసిన నెల రోజుల్లోనే మండల ప్రజల మన్ననలను పొందారు. సుధీర్‌ను నెలకే మరలా బదిలీ చేయడంతో జీవో నెం. 763 సుప్రీం కోర్టు తీర్పుకనుగుణంగా దుమ్ముగూడెంలో రెండు సంవత్సరాల నుండి డిప్యూటి తహశీల్దార్‌గా పనిచేస్తున్న గంటా ప్రతాప్‌ను తిరిగి పెనుబల్లి తహశీల్దార్‌గా నియమించారు. ఆంధ్రాలో పదహారు సంవత్సరాలుగా సహకార రంగంలో పనిచేసి, సుప్రీం కోర్టు తీర్పుకనుగుణంగా అంతర్ రాష్ట్ర బదిలీల్లో భాగంగా దుమ్ముగూడెం వచ్చిన ప్రతాప్‌కు రెవెన్యూ పరంగా అనుభవం లేదు. దుమ్ముగూడెంలో కూడా డిటిగా రెండు సంవత్సరాల పనిచేసిన అనుభవంతోనే ప్రస్తుతం తహశీల్దార్ కార్యాలయాన్ని దినదిన గండంగా నెట్టుకొస్తున్నారు. తహశీల్దార్‌కు రెవెన్యూ వ్యవస్థ మీద అంతగా పట్టులేకపోవడంతో కార్యాలయ సిబ్బంది సైతం తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తుండటం పట్ల తహశీల్దార్‌కు పాలుపోవడం లేదు. క్రింది స్థాయి సిబ్బంది ఎవరికి వారే నాది ఈ బాధ్యత కాదు, ఈ పనితో నాకు సంబంధం లేదు అని బాధ్యతల నుండి తప్పించుకునేలా ప్రవర్తిస్తుండటంతో ప్రజలకు పై అధికారులకు సమాధానం చెప్పుకోలేక సతమతమవుతున్నట్లు ప్రజలు అనుకుంటున్నారు. తహశీల్దార్ కార్యాలయంలో యధావిధిగా జరిగే రిజిస్ట్రేషన్లు, సర్టిఫికేట్లు తప్ప పేరుకుపోయిన అనేక భూ సమస్యలను పరిష్కరించే దిశగా ప్రయత్నాలు జరగటం లేదని మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటి తహశీల్దార్ పోస్ట్ డిప్టేషన్‌పై ఖమ్మం కలెక్టరేట్‌లో ఉండటం ఇదే ఆఫీస్‌లో పనిచేసే టైపిస్ట్ కూడా కలెక్టరేట్‌కు డిప్టేషన్‌పై వెళ్ళడంతో సిబ్బంది కొరత కూడా వేధిస్తుంది. సిబ్బందిని పని విషయంలో తహశీల్దార్ బాధ్యతలు గుర్తు చేస్తున్న క్రమంలో క్రింది స్థాయి అధికారులు మేము సెలవుపై వెళతామని తహశీల్దార్‌కు బదులు ఇవ్వటంతో తహశీల్దార్ చేసేదేమీ లేక మిన్నకుంటున్నారు. వీఆర్ఏలుగా పనిచేస్తూ పదోన్నతులపై పలు శాఖలకు వెళ్ళగా రెవెన్యూలోనే ఆఫీస్‌లో పనిచేస్తూ పలు మండలాల తహశీల్దార్ కార్యాలయాల నుండి పెనుబల్లి తహశీల్దార్ కార్యాలయానికి వచ్చిన విఆర్ఏలకు నాలుగు నెలలుగా ప్రభుత్వం నుండి జీతాలు అందకపోవడంతో వారు కూడా కొంత అసహనంగానే పనిచేస్తున్నారు. ఏది ఏమైనా పెనుబల్లి తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది తహశీల్దార్‌కు సహకరించకపోవడం వలననే అనేక సమస్యలు పరిష్కారం కావడం లేదని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

## లచ్చగూడెం ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్ వితరణ

చింతకాని,డిసెంబర్ 22, ప్రభాతవార్త :

మండల పరిధిలోని లచ్చగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు నేడు గౌరవ శివశంకర్ భాగవతుల ఐఐటి ప్రొఫెసర్ రిటైర్డ్ వారి సహాయ సహకారంతో కంప్యూటర్లు బహుకరించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గ్రామ లలో ఉన్న పాఠశాలలకు తమ శక్తి మేరకు సహాయ సహకారాలు అందిస్తే బాగుంటుందనేది నా ఆలోచన అని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మొహమ్మద్ హుస్సేన్, గణిత ఉపాధ్యాయులు పి వెంకటేశ్వర రెడ్డి ఉపాధ్యాయులు ఎస్ నరసింహారావు, ఎస్ సీతారామరెడ్డి, జె మల్లికార్జునరావు, జి రాంబాబు పిఈటీ, బి కరుణ శ్రీ భవితకేంద్రం నిర్వాహకురాలు భూక్యా దశలి, పాల్గొన్నారు కార్యక్రమంలో దాత ప్రతినిధిగా కవి కొండల శ్రీనివాస కృష్ణారావు ఐ ఈ ఆర్పి చింతకాని పాల్గొని కంప్యూటర్లు అందజేయడం జరిగింది.



## అఖిలపక్షం రాస్తారోకో

గార్ల, డిసెంబర్22 ప్రభాతవార్త:

ప్రతిపక్ష పార్టీల పార్లమెంటు సభ్యులను సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా నిరసిస్తు అఖిలపక్షం పార్టీల ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక నెహ్రూసెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా అఖిలపక్షం నాయకులు ధనియాకుల రామారావు, కట్టెబోయిన శ్రీనివాస్, కందునూరి శ్రీనివాస్ రాస్తారోకోను ఉద్దేశించి మాట్లాడుతు ఇటీవల పార్లమెంటు సమావేశంలో దుండగులు పొగబాంబులతో జరిగిన ఘటనపై సమగ్రంగా చర్చ జరగాలని, సంబంధిత దోషులను కఠినంగాశిక్షించి దేశభద్రతను కాపాడాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తుండగా ఈవిషయమై సమాధానం ఇవ్వాల్సింది పోయి సస్పెండ్ చేయడం ప్రశ్నించే గొంతుకలను నొక్కడమనన్నారు. ప్రతిపక్షపార్టీల ఎంపిలను సస్పెండ్ చేయడం అప్రజాస్వామిక చర్యని, ఇప్పటివరకు ఉభయసభల నుండి 146మంది ఎంపిలు వేటుకు గురికావడం జరిగిందని, బిజెపి నియంత ధోరణికి రానున్న రోజులలో ప్రజలు తగు గుణపాఠం చెప్పనున్నారని వారు పేర్కొన్నారు.

## వాయిదాపడిన మండల సర్వసభ్య సమావేశం

గార్ల, డిసెంబర్22 ప్రభాతవార్త:

మండల సర్వసభ్య సమావేశానికి మెజార్టి సభ్యులు హాజరు కాకపోవడంతో సాధారణ సర్వసభ్య సమావేశం వాయిదాపడినట్లు ఎంపిపి మూడ్ శివాజీచౌహన్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం జరగాల్సి న సర్వసభ్య సమావేశం ఎంపిపి శివాజీచౌహన్, సీతంపేట ఎంపిటిసి గుండెబోయిన నాగమణి ఇద్దరు తప్ప మిగితా 9మంది సభ్యులు హాజరుకాక పోవడంతో కోరం పూర్తికాక వాయిదా పడింది, మండల ఆయాశాఖల అధికారులు, సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు. వాయిదా పడిన సర్వసభ్యసమావేశం తిరిగి ఎప్పుడు నిర్వహించేది తదుపరి తెలుపుతామని ఎంపిడిఓ తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ రవీందర్, తహశీల్దార్ స్వాతిబిందు. ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## చైతన్య విద్యాలయంలో ఘనంగా గణిత దినత్సోవం



బోనకల్, డిసెంబర్ 22, ప్రభాతవార్త

మండలంలోని తూటికుంట్లలో చైతన్య విద్యాలయంలో శుక్రవారం గణిత దినోత్సవం సందర్భంగా శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా వేడుకలు జరిగాయి. దీనిలో భాగంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ హుస్సేన్ బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవుని జీవితంలో గణితం యొక్క ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు అర్ధమయ్యేలా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొండా ప్రేమ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ పీఎంజేఏవై కార్డును చేయించుకోవాలి



చింతకాని,డిసెంబర్ 22, ప్రభాతవార్త :

ప్రతి ఒక్కరూ పీఎంజేఏవై కార్డును సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో తేలూరి శ్రీనివాసరావు తెలిపారు శుక్రవారం మండల పరిధిలో వందనం కొడుమూరు రామకృష్ణ పురం గ్రామాలలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు వైద్య ఆరోగ్యశాఖ నుండి మండల వైద్యాధికారి ఎండి అల్తాఫ్ హాజరై ఈ యొక్క పథకం ముఖ్య ఉద్దేశం మన మండలంలో ఉన్న ప్రతి ఒక వ్యక్తి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన పి ఎం జె ఏ వై అనగా ప్రతి వ్యక్తి అబా కార్డ్ చేయించు కొనవలెను ఈ కార్డు వ్యక్తిగత ఆధార్ కార్డు తీసుకొని నెట్ సెంటర్లలో గాని మీసేవ కేంద్రాల్లో గాని నమోదు చేయించుకోవచ్చు అన్నారు ఈ కార్డు యొక్క ఉద్దేశం ఏమిటంటే ఈ స్కీం ద్వారా కుటుంబంలో ఏ వ్యక్తికైనా వైద్య పరంగా ఉచితంగా వైద్యం చేయించుకునేందుకు కుటుంబానికి సంవత్సరానికి 5 లక్షల ఇన్సూరెన్స్ కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తుంది ప్రతి ప్రైవేట్ ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా వైద్యం చేయించుకునేందుకు ఈ కార్డు ఉపయోగపడుతుందన్నారు. షుగర్ బీపీ మరియు క్షయ సంబంధం చిన పరీక్షలు అనగా తెమడ పరీక్ష నిర్వహించి తగిన చికిత్స చేయనైనది ఈ కార్యక్రమంలో డాక్టర్ తబుసుం మరియు వెంకటేశ్వర్లు సూపర్వైజర్లు వేమిశెట్టి కృష్ణారావు రేచల్ రాణి వీరేందర్ సిస్టర్స్ ఝాన్సీ పద్మావతి జయమ్మ ఆశాలు రాంబాయి వరమ్మ రాణీరత్నకుమారినిర్మల పాల్గొన్నారు.

## ఆక్సిజన్ ప్లాంటును సిద్దం చేస్తున్న వైద్యాధికారులు

గార్ల, డిసెంబర్22 ప్రభాతవార్త:

రాష్ట్రంలో తిరిగి కరోనా కొత్తవేరియంట్ మహమ్మారి కేసులు నమోదు అవుతున్నందున ముందస్తు జాగ్రత్తగా ఆసుపత్రిలోని ఆక్సిజన్ ప్లాంటుతో పాటు అన్నిరకాల సౌకర్యాలను వైద్యాధికారులు సిద్ధం చేస్తున్నారు. శుక్రవార ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రమేష్ పరిశీలించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపడుతున్నట్లు, అంతేకాకుండా అన్ని సౌకర్యాలు ఉండే విధంగా సిద్ధం చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.




# ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి

**కొత్తగూడెం, డిసెంబర్ 22 - ప్రభాతవార్త:** జిల్లా వైద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ జేవీఎల్ శిరీష అవినీతి, అక్రమాలు, దుర్వినియోగంపై ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్ కలెక్టర్‌ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. డీఎంహెచ్‌వో శిరీష ఖమ్మం జిల్లాకు చెందిన లెప్రసీ ప్రోగ్రాం అధికారి, జిల్లాకు వర్క్ ఆరనడర్‌పై నియమించబడి జిల్లాలో సీనియర్ అధికారులు ఉన్నప్పటికీ తాను అగ్రవర్ణానికి చెందిన వారు కావడం వల్ల జిల్లాలో గతంలో ఉన్న అదే సామాజిక వర్గానికి చెందిన వారు మంత్రిగా ఉండటం వల్ల సిఫార్సు చేయించుకొని గత రాష్ట్ర ఇంచార్జి హెల్త్ డైరెక్టర్ ద్వారా డీఎంహెచ్‌వోగా



విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఆమె బాధ్యతలు చేపట్టిన తర్వాత అనేక అవినీతి, అక్రమాలకు తెరలేపారని, ఆమెను వెంటనే విధుల నుంచితొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొమరం బుచ్చయ్య, కేశవ్ నాయక్‌లు పాల్గొన్నారు.

## సింగరేణీయులందరికీ సింగరేణి డే శుభాకాంక్షలు

**కొత్తగూడెం, డిసెంబర్ 22 - ప్రభాతవార్త:**



సింగరేణి బొగ్గు ఉత్పాదన సంస్థలో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులు, సిబ్బంది, అధికారులు అందరికీ ఐఎన్‌టీయూసీ సీనియర్ నాయకుడు మల్లెంపాటి ప్రభాకర్‌రావు శుభాకాంక్షలు తెలిపారు. 134 సంవత్సరాలు పూర్తి చేసుకొని 135 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా అందరూ సంతోషంగా ఈ వేడుకల్లో పాల్గొనాలని కోరారు.

## సాన్‌మారియాలో ఘనంగా గణిత దినోత్సవం

### సెమి క్రిస్మస్ వేడుకలు

**జనగామ టౌన్, డిసెంబరు 22 ప్రభాతవార్త :** జనగామ పట్టణంలోని సాన్‌మారియా సీనియర్ సెకండరీ పాఠశాలలో శుక్రవారం జాతీయ గణిత దినోత్సవం, సెమి క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈవేడుకలలో భాగంగా పాఠశాల డైరెక్టర్ తుమ్మ మేరి నీరజ-జగన్మోహన్‌రెడ్డి గణితశాస్త్ర ప్రాముఖ్యతను శ్రీనివాస రామానుజన్ విశిష్ట సేవలను, అదేవిధంగా సెమిక్రిస్మస్ యొక్క ప్రత్యేకతను యేసుక్రీస్తు జననం గురించి వివరిస్తూ పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఆంథోని, మేనేజర్, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోచన్నపేటలో డీపీవో విచారణ

**బచ్చన్నపేట, డిసెంబరు 22 ప్రభాతవార్త :**



మండలం లోని పోచన్నపేట గ్రామ పంచాయతీ పరిధిలో పంచాయతీ కార్యదర్శి తీర్మానాలు లేకుండానే నిధులు డ్రా చేస్తున్నారని ఆరోపిస్తూ వార్డు సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం జనగామ జిల్లా పంచాయతీ అధికారి రంగాచారి విచారణ చేపట్టారు. గ్రామసర్పంచ్ గట్టు మంజుల, ఉపసర్పంచ్ జుల క్రిష్ణ పలువురు వార్డుసభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి ఎంపీడీవో రఘురామకృష్ణ హాజరయ్యారు. ఈసందర్భంగా డీపీవో గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు. సమావేశాలకు వార్డుసభ్యులు పూర్తి స్థాయిలో హాజరవుతున్నారా అని ప్రశ్నించారు. అదేవిధంగా సమావేశంలో పలు అంశాలను చర్చించే దాక సభ్యులు ఉంటున్నారా అన్నారు. ప్రతీ సమావేశంలో వార్డుసభ్యులు వచ్చినట్లుగా హాజరు రిజిష్టర్‌తోపాటు తీర్మాణంలో సంతకాలు తీసుకోవాలని సూచించారు. దీనికి పంచాయతీ కార్యదర్శి అంగీకరించారు. ప్రతీ పైసా రికార్డు అయ్యాకనే డ్రా చేస్తున్నామని, ఎలాంటి దుర్వినియోగంకు పాల్పడలేదని సర్పంచ్ మంజుల వెల్లడించారు. సమావేశానికి వార్డుసభ్యులు తప్పక వస్తారని, సంతకాలు చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు పలువురు పాల్గొన్నారు.

**- వందశాతం పన్నులు వసూలు చేయాలి...: డీపీవో**

ప్రజలు ఎలాంటి సీజనల్ వ్యాధుల బారినపడే ఆస్కారం ఉండదని, అందుకుగాను పంచాయతీ కార్యదర్శులు నిబద్ధతతో పనిచేయాలని డీపీవో రంగాచారి సూచించారు. శుక్రవారం మండలకేంద్రంలోని బచ్చన్నపేటలో పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడారు. ప్రతీ రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు సానిటేషన్ పనులు సక్రమంగా సిబ్బంది నిర్వర్తించేలా పర్యవేక్షణ జరుపాలన్నారు. పల్లెప్రగతి పనులపై పర్యవేక్షణ ఉండాలని, పంచాయతీ రికార్డులు పక్కగా నిర్వర్తించాలన్నారు. నిధుల వినియోగం సక్రమంగా చేయాలన్నారు. గ్రామపంచాయతీ గ్రామసభలు నిర్ణీత సమయాల్లో నిర్వహించాలన్నారు. సిబ్బంది వేతనాలు, కరెంటు బిల్లులు సకాలంలో చెల్లించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రఘురామకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తలు ఐకమత్యంతో ఉండాలి

**రఘునాథపల్లి, డిసెంబరు 22 ప్రభాతవార్త :** గ్రామాల్లోని కాంగ్రెస్ కార్యకర్తలు ఐకమత్యంతో ఉంటూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అత్యధికస్థానాల్లో గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని మండేలగూడెం, మేకలగట్టు గ్రామాల్లో కాంగ్రెస్‌పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జగదీష్‌చందర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు పథకాలు అమలు కావాలంటే ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకునేందుకు ఇప్పటి నుంచి ప్రణాళికలను రూపొందించుకోవాలని అన్నారు. మేకలగట్టు గ్రామంలోని సర్వేనంబర్ 203లోని పేదల భూమి ఆక్రమణకు గురైందని, త్వరలోనే అర్హులకు అందించేందుకు పోరాటం చేస్తామని అన్నారు. సమావేశంలో మండల అధ్యక్షులు కోళ్లరవిగౌడ్, కార్యదర్శి కావటి భాస్కర్, నాయకులు మేకల నరేందర్, బానోతు భిక్షపతినాయక్, బోనాసి క్రాంతికుమార్, రాజశేఖర్, సీతారాం నాయక్, పి.కనకయ్య, ఇల్లందుల ప్రకాష్; అజయ్య, వెంకటయ్య, గోపాల్‌రెడ్డి, కమలాకర్, చంద్రయ్య పాల్గొన్నారు.



## నిత్యజీవితంలో గణితము ప్రాధాన్యమైనది

**దేవరుప్పుల, డిసెంబరు 22 ప్రభాతవార్త :**




నిత్య జీవితంలో గణితము ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని దేవరుప్పుల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాపోలు ప్రభాకర్ అన్నారు. గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని కళాశాలలో శుక్రవారం గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి ప్రిన్సిపాల్ ముఖ్య అతిథిగా హాజరై రామనుజన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు గణితంపట్ల ఆసక్తిని కలిగి ఉండాలని, పట్టుదలతో కృషిచేస్తే సాధించలేనిది ఏదిలేదని, ప్రతీ ఒక్కరు రామానుజన్‌లా ఎదగాలని అన్నారు. అనంతరం గణితశాస్త్ర అధ్యాపకుడు అనంతోజు శేఖర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు అధికారి జి.అరుణాకర్, రాధిక, చైతన్య, హరితకుమారి, భాస్కర్, ఉదయ్‌కుమార్, మహేష్, శ్రీనివాస్, సుమ, ఆదర్శ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# పార్లమెంట్‌లో ఎంపీల సస్పెన్షన్ వేటుపై కాంగ్రెస్‌నాయకుల నిరసన

**జనగామ టౌన్ , డిసెంబరు 22 ప్రభాతవార్త :** పీసీసీ అధ్యక్షులు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం జనగామ జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు సీపీఐ నాయకులతో కలిసి నల్లబ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. పార్లమెంట్‌లో ఎంపీలను సస్పెన్ వేటు వేయడంతో బీజేపీ ప్రభుత్వ నియంతృత్వ వైఖరిపట్ల బీజేపీ నిరంకుశ పాలనపై తిరుగుబాటు చేయాలని పెద్దఎత్తున నిరసన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిర, పార్టీ సీనియర్ నాయకులు సర్వల నర్సింగరాజు, సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి శ్రీనివాస్‌రెడ్డి, జనగామ మండల నాయకులు లింగాల నర్సిరెడ్డి, మేడ శ్రీనివాస్, మోటె శ్రీనివాస్, జక్కుల వేణుమాధవ్, బడికె కృష్ణస్వామి, వెంకటరెడ్డి, గుగ్గిళ్ల నర్సయ్య, గనిపాక మహేందర్, ఆకుల లక్ష్మయ్య, బండారు శ్రీనివాస్, దాసరి క్రాంతి అనిల్, నాగరాజు, కృష్ణ, మధు తదితరులు పాల్గొన్నారు.

**- పాలకుర్తిలో...:** పాలకుర్తి మండలకేంద్రంలో కేంద్ర ప్రభుత్వం మొండివైఖరి నశించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక



సత్యనారాయణ, మండలపార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ పార్లమెంట్‌లో ప్రతిపక్ష పార్టీల ఎంపీలను అకారణంగా సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ మండలకేంద్రంలోగల రాజీవ్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి నశించాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షులు అనుముల మల్లారెడ్డి, జిల్లానాయకులు చిలువేరు కృష్ణమూరినత, జలగం కుమార్, గంగు క్రిష్ణమూరినత, వంగాల మల్లారెడ్డి, గుగ్గిళ్ల ఆదినారాయణ, బైరు భార్గవ్, కమ్మగాని నాగయ్య, గాదెపాక భాస్కర్, లావుడ్య భాస్కర్, బైకాని ఐలేష్, తరాల చంద్రబాబు, బొమ్మగాని మానసభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**- బచ్చన్నపేటలో...:** బచ్చన్నపేట మండలకేంద్రంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు వంచ వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి, మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌కు పూలమాలవేసి వినతిపత్రం అందచేశారు. అనంతరం నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో బొమ్మర్ల వేణు వందన, చెరుకూరి శ్రీనివాస్, దిడ్డిగ రమేష్, నిమ్మ కరుణాకర్‌రెడ్డి, దావెపల్లి రాజయ్య, సందెల రాము, వల్లాల సత్యనారాయణ, ఐలయ్య, సత్తయ్య, రామదాసు, ఏళ్లరెడ్డి, రామకృష్ణ, రాజయ్య, అఖిల, నర్సింహులు పాల్గొన్నారు.

# దశావతారముల సీతారామాలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు

పాల్వంచ, డిసెంబర్ 22 - ప్రభాతవార్త: పాల్వంచలోని దశావతారముల గల శ్రీ సీతారామాలయంలో జిల్లాలోనే మొట్టమొదటి సారిగా ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీరామాలయ భజనమందిరంలో ధనుర్మాసంలో భాగంగా సంధ్య గొబ్బెమ్మ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. గొబ్బెమ్మలని గోపికలుగా భావిసూనత చక్కనైనటువంటి భారత సంస్కృతిక ఆచార ప్రకారం ఈ కార్యక్రమాన్ని చేయడం జరిగిందని తెలియజేశారు. ఆలయ ఈవో రజినికుమారి, ఆలయ వేద పండితులు గోపాలకృష్ణమాచర్యులు, ఆలయ మాజీ ధర్మకర్త



చలువాది ప్రకాష్‌లు ఏర్పాట్లు చేశారు.




## తల్లిని హత్య చేసిన కేసులో కుమారుడికి జీవితఖైదు

కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 22 - ప్రభాతవార్త: తల్లిని హత్య చేసిన కేసులో కుమారుడికి జీవితఖైదు విధిస్తూ కొత్తగూడెం ప్రధాన జిల్లా న్యాయమూర్తి పాటిల్ వసంత్ శుక్రవారం తీర్పు చెప్పారు. 26.12.2020న భద్రాచలంకు చెందిన యర్రంశెట్టి వెంకటరత్నం నాయుడు తన ఫిర్యాదులో తాను వ్యాపార నిమిత్తం పావుకు వెళ్లేటప్పుడు, వచ్చేటప్పుడు తన తల్లి పార్వతమ్మ (65)ని పలకరించి వెళ్లేవాడినని, 24.12.2020న కూడా మాట్లాడి వెళ్లానని తెల్లవారి వచ్చి చూసేసరికి తన తల్లి మంచం నుంచి కింద పడి చనిపోయి ఉందని, ఎవరిపై అనుమానం లేదని అప్పటి భద్రాచలం టౌన్ ఎస్సై వెంకటేశ్వర్‌రావుకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులో చంపినట్లు వచ్చింది. దర్యాప్తులో తన తమ్ముడు చంపినట్లుగా తన తమ్ముడు యర్రంశెట్టి శ్రీనివాసరావు తనభార్య, కూతురి ముందు తన తల్లి పార్వతమ్మ ఇచ్చిన డబ్బులు అడిగినందుకు కర్రకట్టి తల్లి ఇంటికి వెళ్లి చంపి బంగారు ఆభరణం, ప్రాంసరీ నోటు తీసుకొని వెళ్లాడని వాటిని రికవరీ చేశారని అప్పటి ఇన్‌స్పెక్టర్ స్వామి చార్జిషీట్ కోర్టులో దాఖలు చేశారు. కోర్టులో 19 మంది సాక్షులను విచారించారు. శ్రీనివాసరావుపై నేరం రుజువు కావడంతో కోర్టులో జీవితఖైదు, రూ.6 వేలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్‌ను పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోసాని రాధాకృష్ణ మూర్తి నిర్వహించారు.

## ఘనంగా గణిత దినోత్సవం

పాల్వంచ, డిసెంబర్ 22 - ప్రభాతవార్త:



పాల్వంచలోని స్టార్ చిల్డ్రన్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం గణితమేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ప్రిన్సిపాల్ పుష్పలత మాట్లాడుతూ... మానవ జీవితం అంకెలతో ముడిపడి ఉందని, తన మేధా సంపత్తితో అతిక్లిష్టమైన గణిత సమస్యలను సులువుగా పరిష్కరించి ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ భారతీయుడు కావడం దేశం గర్వించదగిన విషమని పేర్కొన్నారు.

## లోక్ అదాలత్‌లో కేసులు క్లోజ్ చేసుకోండి : ఎస్సై

ములకలపల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త : ములకలపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రజలు, వాహనదారులు శనివారం నుంచి 30వ తేదీవరకు కొత్తగూడెం పీడీఎం కోర్టులో లోక్‌అదాలత్‌లో తమ కేసులు క్లోజ్ చేసుకోవాలని ఎస్సై సాయికిషోర్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులుంటే ఆధార్ జిరాక్స్, వెహికల్ డాక్యుమెంట్లు, డ్రైవింగ్ లైసెన్స్ కేసులున్న వారు ఆధార్, మీసేవాలో లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్న రశీదు తీసుకురావాలని, మైనర్ డ్రైవింగ్ కేసులకు సంబంధించి బర్త్ సర్టిఫికెట్ లేదా ఎస్ఎస్‌సీ మెమో తీసుకురావాలని, ఈపెట్టీ కేసులుంటే లోక్‌అదాలత్‌లో ఫైన్ కట్టి కేసులు క్లోజ్ చేసుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా వివాహ సంబంధిత, చీటింగ్, యాక్సిడెంట్ కేసులుంటే లోక్‌అదాలత్‌లో కాంప్రమైజ్ చేసుకోవాలని చెప్పారు. లోక్‌అదాలత్‌లో తక్కువ జరిమానాతో కేసులు క్లోజ్ చేసుకోవచ్చని, ఈ అవకాశాన్ని వాహనదారులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై తెలిపారు.

## ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి: కొత్వాల

పాల్వంచ, డిసెంబర్ 22 - ప్రభాతవార్త:



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నియంతృత్వపోకడలతో, ప్రజా వ్యతిరేక విధానాలను చేపడుతుందని, కాంగ్రెస్, మిత్రపక్షాల కార్యకర్తలు, ప్రజలు కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగట్టాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పార్లమెంట్‌లో 146 మంది ఇండియా కూటమి ఎంపీలను అప్రజాస్వామ్యంగా సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ పాల్వంచలో శుక్రవారం కాంగ్రెస్, సీపీఐ, తెలుగుదేశం కార్యకర్తలు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. అంబేద్కర్ సెంటర్‌లో రాస్తారోకో చేశారు. యర్రంశెట్టి ముత్తయ్య, నందా నాయక్, జలీల్, కనగాల అనంత రాములు, రత్నాకర్, ముత్యాల విశ్వనాథం, వీసంశెట్టి పూర్ణ, కొండం వెంకన్న, బద్ది కిషోర్, అయిత గంగాధర్, భట్టు మురళి, కందుకూరి రాము, దారా చిరంజీవి, చాంద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మికులకు సమగ్ర శాసనం చేయాలి




కొత్తగూడెం, డిసెంబర్ 22 - ప్రభాతవార్త: వ్యవసాయ కార్మికులకు సమగ్ర శాసనం చేయాలని, కూలీబందు ప్రకటించాలని, ఇంటి స్థలం, సాగుభూములు పంపిణీ చేయాలని సీపీఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక మంచికంటి భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు సమగ్ర శాసనం చేడయాలని, రాష్ట్రంలో వ్యవసాయ కార్మికులకు కూలీబందు ఇవ్వాలని కోరారు. సాగు భూమి, ఇండ్ల స్థలాలు లేని పేదలకు సాగుభూమి, ఇంటి స్థలాలు పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్నవరపు కనకయ్య, రపాపాకులశ్రీనివాస్, చిరంజీవి, నిమ్మల వెంకన్న, ఆలేటి కిరణ్, గద్దం స్వామి, బత్తుల వెంకటేశ్వర్లు, బండెల చంటి, వేణు, షారోని సరళ, లక్ష్మయ్య, నాగరత్నమ్మ, ఆబీద పాల్గొన్నారు.

## సెయింట్‌జోసెఫ్ ఉన్నత పాఠశాలలో సెమీక్రిస్మస్ వేడుకలు

చండ్రుగొండ, డిసెంబర్ 22 - ప్రభాతవార్త:



మండలంలోని సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రిన్సిపాల్ ఆశ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్‌సీఎం చర్చి ఫాదర్ రమేష్ పాల్గొన్నారు. భారీ కేక్‌ను కట్ చేసి సంబురాలు జరుపుకొని ప్రపంచం యావత్ జరుపుకునే క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని సెమీ క్రిస్మస్ సందర్భంగా క్రీస్తు పుట్టుకను ప్రత్యేక ఆకర్షణంగా మేరీ మాత కోసం ఏర్పాటు చేసిన పశువుల పాకను ఎంతో సుందరంగా తీర్చిదిద్దారు. క్రిస్మస్ ప్రత్యేకతను గుర్తు చేసుకుంటూ సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముందస్తు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 22 - ప్రభాతవార్త:



ముందస్తు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి అన్నారు. శనివారం జిల్లా కోర్టులో జరిగే ముందస్తు లోక్ అదాలత్‌ను నిర్వహించడం జరుగుతుందని, కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ వారీగా పెండింగ్‌లో ఉన్న రాజీ పడదగిన క్రిమినల్‌కేసులు, ఈ పెట్టి చలాన్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, సివిల్, మనోవర్తి, మోటార్ వాహన ప్రమాద కేసులు తదితర వాటిని పరిష్కరించుకోవాలని కోరారు.

## త్రివేణిలో జాతీయ గణిత దినోత్సవం

లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 22 - ప్రభాతవార్త:



స్థానిక లక్ష్మీదేవిపల్లిలోని త్రివేణి పాఠశాలలో భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని గత ఐదు రోజుల ఉత్సవంలో పలు రకాల గణిత ప్రక్రియలతో కోలాహలంగా త్రివేణి ప్రాంగణమంతా ముస్తాబైంది. నూతన ఆవిష్కరణలతో ఆవిష్కృతమైంది.



నవతరానికి యువ మేధ సంపన్నులు, విద్యార్థిని, విద్యార్థులను డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి కొనియాడారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి జగదీష్, సీఆర్‌వో కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్‌సింగ్, వైవీ సురేష్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య పాల్గొన్నారు.

# శాస్త్రోక్తంగా రామయ్య తెప్పోత్సవం

**-గౌతమీనదిలో హంసవాహనంపై స్వామివారి విహారం**
**-తన్మయత్వంతో పులకరించిన భక్తజనం**
**-ప్రత్యేక ఆకర్షణగా బాణాసంచా పేలుళ్లు**
**-నేడు ఉత్తర ద్వారదర్శనం**





**భద్రాచలం, ప్రభాతవార్త :**
దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీ నుండి ప్రారంభమైన వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా శుక్రవారం ప్రధాన ఘట్టమైన తెప్పోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. గౌతమీనదిలో శ్రీసీతారామచంద్రస్వామి వారు విద్యుత్ దీపాలతో అలంకరించిన హంసవాహనంపైకి విహరించిన సన్నివేశం భక్తులను తన్మయత్వంతో పులకరింపజేసింది. ముందుగా అర్చకస్వాములు దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేసి గర్భగుడిలోని శ్రీస్వామి వారిని ఉత్సవమూర్తులలోకి ఆవాహనం చేసి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో కూర్చొబెట్టి మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేలాదిమంది భక్తులతో మేళతాళాలతో, కోలాట నృత్యాలతో, డప్పువాయిద్యాలు వేదమంత్రాల నడుమ, జై శ్రీరాం జై జై శ్రీరాం నామజపాల నడుమ పల్లకీపై ఊరేగింపుగా గౌతమీ నదిలో విద్యుత్ కాంతులతో, పూలదండలతో అలంకరించిన హంసవాహనం (తెప్ప) వద్దకు తీసుకుని వెళ్ళారు. గోదావరి వద్ద పూజా కార్యక్రమాల అనంతరం శ్రీసీతారామచంద్రస్వామి వారిని హంసవాహనంపై కూర్చోబెట్టి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు శాస్త్రయుక్తంగా నదిలో స్వామి వారి తెప్పోత్సవ కార్యక్రమాన్ని వేదమంత్రోచ్చరణాలు చదువుతుండగా బాణసంచా, మేళతాళాల నడుమ ఐదు పర్యాయాలు నదిలో విహరింపజేశారు. గోదావరి నదిలో విహరిస్తున్న శ్రీసీతారామలక్ష్మణులను చూసిన భక్తజనం తన్మయత్వంతో పులకరించిపోయారు. ఈ తెప్పోత్సవాన్ని సమర్ధవంతంగా నిర్వహించడానికి జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అధికారులకు భద్రత చర్యలు పటిష్టంగా చేపట్టాలని హంస వాహనంలోకి అనుమతి పొందిన అర్చకులను, అధికారులను, విఐపీలను మాత్రమే అనుమతించాలని ఆదేశాలు జారీ చేశారు. భక్తులను గోదావరి నదిలోనికి అనుమతించకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ముందస్తు చర్యల్లో భాగంగా నిపుణులైన గజ ఈతగాళ్ళలను, లైఫ్ జాకెట్లను అందుబాటులో ఉంచారు. తెప్పోత్సవం, ఉత్తరద్వార దర్శనం ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని ఆలయ ప్రదేశాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలకు అనేక మంది కార్మికులను కేటాయించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేశారు. తెప్పలో ఆశీనులైన శ్రీస్వామి వారికి స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల,ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్, ఏఎస్పీ పరితోష్ పంకజ్, ఆర్‌డీవో మంగీలాల్, దేవస్థానం కార్య నిర్వహ ణాధికారి ఎల్. రమాదేవి జిల్లా అధికారులు,పట్టణ సీఐ నాగరాజురెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కటు దిట్టమైన పోలీసు పర్య వేక్షణలో అత్యంత వైభ వోపేతంగా నిర్వ హించిన తెప్పోత్సవ కార్యక్రమాన్ని వేలాది మంది భక్తులు తిలకించి తరించారు. భక్తుల జై శ్రీరామ్ జై జై శ్రీరామ్ అనే నినాదాలతో గోదావరి నదీ తీరం మారుమ్రోగింది.



**-నేడు ఉత్తర ద్వార దర్శనం**

శ్రీసీతారామచంద్రస్వామి వారి ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా 11వ రోజు అయిన శనివారం ఉదయం తెల్లవారుజామున 5 గంటల నుండి 6 గంటల వరకు ఉత్తరద్వారదర్శనం ద్వారా స్వామి వారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. స్వామి వారి ఆలయం యొక్క ఉత్తరద్వారం వైకుంఠ ఏకాదశి నాడు మాత్రమే తెరువబడుతుంది. ఇట్టి దర్శనాన్ని స్వర్గద్వార ఏకాదశి అని పిలుస్తారు. వైకుంఠ ఏకాదశి రోజున ఉత్తరద్వార దర్శనం ద్వారా స్వామి వారిని దర్శించుకుంటే ముక్కోటి దేవతలను దర్శించుకున్నట్లేనని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఇట్టి ముక్కోటి ద్వారదర్శనం కొరకు అధికారులు భారీ స్థాయిలో పోలీసులతో కట్టుదిట్టమైన భద్రత నడుమ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ప్రశాంత వాతావరణంలో స్వామి వారి దర్శనభాగ్యం కలిగే విధంగా సకల ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలియజేశారు. ఇప్పటికే ఉత్తరద్వార దర్శనం ద్వారా స్వామి వారిని దర్శించుకోవడానికి ఆన్‌లైన్‌ల ద్వారాను,దేవస్థానం ప్రత్యేక కౌంటర్‌లలోను, రెవెన్యూ డివిజన్ కార్యాలయంలోను టిక్కెట్ల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

స్వామి వారి దర్శనం కొరకు వచ్చే భక్తుల కొరకు ప్రధాన కూడళ్ళలో ప్రత్యేక మంచినీటి వసతి, ప్రథమ చికిత్స కేంద్రాలను, ప్రసాద విక్రయ కేంద్రాలను, సమాచార కేంద్రాలను ఏర్పాటు చేశారు. సుమారు రెండున్నర లక్షలకు పైగా జనాభా వైకుంఠ ఉత్తరద్వార దర్శనానికి రానున్నట్లుగా అధికారులు అంచనా వేస్తున్నారు.

# ధైర్యంగా ఎదుర్కొందాం... అధైర్య పడొద్దు...

**- మళ్లీ విజృంభిస్తున్న కరోనా మహమ్మారి**
**- కరోనా కొత్త వేరియంట్‌తో కలకలం**
**- సర్కార్ దవాఖానాలో స్పెషల్ వార్డు**
**- జిల్లా వ్యాప్తంగా వెయ్యిపడకలతో ఐసోలేషన్ వార్డు ఏర్పాటు**
**- మాస్కులు తప్పనిసరి...**

**కొత్తగూడెం, డిసెంబర్ 22 – ప్రభాతవార్త:**
ప్రపంచాన్ని అతలాకుతలం చేసి... అన్ని రంగాలపై కోలుకోలేని దెబ్బ వేసి... ఎవరినీ బయటికి రానీయకుండా కట్టడి చేయడమే కాకుండా ప్రాణాలను సైతం మింగేసిన మహమ్మారి మరలా కొత్తరూపం దాల్చుకొని బయల్దేరింది... సుమారు రెండు సంవత్సరాలుగా ఏదోఒక రూపంలో మాటిమాటికి వస్తూ ప్రజలను ఇబ్బందులు పెడుతోంది... కొత్తగూడెంలో కరోనా, ఒమిక్రాన్‌ను పకడ్బందీగా ఎదుర్కొనగా... కొత్త వేరియంట్ నేపధ్యంలో మరోసారి అధికారులు అప్రమత్తం అయ్యారు. ఈ మేరకు సర్కార్ దవాఖాన డాక్టర్ల ప్రత్యేక బృందాన్ని కూడా నియమించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బోడా కుమారస్వామి నేతృత్వంలో ఒక టీమ్‌ను ఏర్పాటు చేసి వేరియంట్ విజృంభిస్తే ఎదుర్కొనేందుకు చర్యలు చేపడుతున్నారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా కొత్త వేరియంట్ కేసులు నమోదు కాగా... రాష్ట్రంలో వైరస్



వ్యాప్తిని అరికట్టేందుకు ముందస్తు జాగ్రత్త చర్యలు ముమ్మరం చేశారు.

**– సర్కార్ దవాఖానాలో స్పెషల్ వార్డు**

కోవిడ్ కొత్త వేరియంట్ వ్యాప్తి చెందుతున్న నేపధ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యలు ప్రారంభించారు. గతంలో కోవిడ్ 19 ఒమిక్రాన్ వ్యాప్తి సమయంలో ప్రత్యేకవార్డును ఏర్పాటు చేసిన విధంగానే ఇప్పుడు కూడా వైరస్ బాధితుల కోసం ప్రత్యేక వార్డును ఏర్పాటు చేశారు ప్రతీ బెడ్‌కి ఆక్సీజన్ అందించేందుకు ఆస్పత్రి ఆవరణలోనే రెండు లిక్విడ్ ఆక్సీజన్ ప్లాంట్లు కూడా ఏర్పాటు చేసి సేవలందించనున్నారు. వెంటిలేటర్లు కూడా ఏర్పాటు చేయించి పేషెంట్‌లకు ట్రీట్‌మెంట్ అందే విధంగా చూస్తున్నారు. ఇటీవల కొత్తగా వైరస్ వ్యాప్తిస్తుండటంతో అధికారులు మరోసారి స్పెషల్ వార్డు ఏర్పాటు చేశారు. ఆస్పత్రిలో వెంటిలేటర్లతో పాటు ఆక్సీజన్ బెడ్స్, మరో పది సాధారణ బెడ్స్ ఏర్పాటు చేసి మొత్తం 50 పడకల కోవిడ్ వార్డును కొత్త వేరియంట్‌ను ఎదుర్కొంనేందుకు సిద్ధం చేశారు. ఈ మేరకు సూపరింటెండెంట్ డాక్టర్ బోడా కుమారస్వామి నేతృత్వంలో ఆర్‌ఎంవోలు, నర్సింగ్ సిబ్బందికి ప్రత్యేక బాధ్యతలు అప్పగించారు. కొత్త వేరియంట్‌ను సమర్ధంగా ఎదుర్కొనేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్తున్నారు.

**– జిల్లాలో వెయ్యి పడకలతో ఐసోలేషన్‌వార్డు ఏర్పాటు: డాక్టర్ బోడ కుమారస్వామి, సర్వజన ఆస్పత్రి కొత్తగూడెం సూపరింటెండెంట్**

కోవిడ్ మళ్లీ విజృంభించిందనే వార్తలు మనం వింటూనే ఉన్నాం. కోవిడ్‌ను మన్నో ఎన్నో ఫేజ్‌లను చూశాం. ఇప్పుడు కోవిడ్‌లో కొత్త వేరియంట్ వస్తోంది. గత రెండు నెలల నుంచి కేరళలో కొన్ని కేసులు నమోదయ్యాయి. గోవా, మహారాష్ట్రలో కూడా వచ్చేశాయి. మనకు పక్క రాష్ట్రాలు కావడంతో మనం మరింత జాగ్రత్తగా ఉండాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అందులో భాగంగానే కొత్తగూడెం జిల్లాలోని సర్వజన ఆస్పత్రిలో 50 పడకలతో ఐసోలేషన్ వార్డును ఏర్పాటు చేశాం. కావాల్సిన మందులు, ఇతర అవసరాలను కల్పిస్తున్నారు. దీనిపై కలెక్టర్ కూడా రివ్యూ నిర్వహించారు. జిల్లాలో వెయ్యి పడకలను సిద్దంగా ఉంచారు. భద్రాచలం, మణుగూరు, ఇల్లెందు, పాల్వంచ, అశ్వారావుపేట, బూర్గంపాడు ఆస్పత్రుల్లో కూడా ఐసోలేషన్ వార్డులను అందుబాటులో ఉంచాం. ఈ వేరియంట్ వల్ల ముఖ్యంగా జలుబు, ముక్కు కారడం, గొంతునొప్పి, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, కొంత మందిలో జ్వరం ఎక్కువగా వస్తుంది. ఇప్పటి వరకు వచ్చిన కేసులు చాలా కేసుల్లో వ్యాధి తీవ్రత తక్కువగా ఉండేది. తప్పనిసరిగా మాస్కు ధరించాలి, శానిటైజర్ వాడాలి, సామాజిక దూరం పాటించాలి. పదేళ్ల పిల్లల నుంచి, 60 ఏళ్లు దాటిన వృద్దులకు, గర్బిణీలకు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులపై ఎక్కువ ప్రభావం చూపుతోంది. వీరంతా చాలా జాగ్రత్తగా ఉండాలి. ఒకవేళ ఎవరికైనా ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలోని వైద్యులను సంప్రదించి వైద్య సేవలు పొందాలి. ఆర్‌టీపీసీఆర్ టెస్టు చేయించుకోవాలి. హైదరాబాద్‌కు పంపిన షాంపిల్స్‌లో పాజిటీవ్ వస్తే వారికి మాత్రమే ఐసోలేషన్ వార్డులో మెరుగైన వైద్యం అందిస్తాం. సాధారణ స్థాయిలో ఉన్న వారికి ఇంటి వద్దనే హోం క్వారెంటైన్‌లో వారికి వైద్యం చేయడం జరుగుతుంది.

# విద్యార్థులలో సృజనాత్మకత అవసరం





జిల్లా ప్రిన్సిపల్ సీనియర్ జడ్జి అబ్దుల్ జావీద్ పాష

రెజొనెన్స్ శ్రీనగర్‌లో "టాలెంట్ ఒడిస్సస" సంబురాలు

ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రిన్సిపల్ సీనియర్ జడ్జీ అబ్దుల్ జావీద్‌పాష

ఖమ్మం విద్యా విభాగం,డిసెంబర్ 22, ప్రభాతవార్త ః

విద్యార్థులలో సృతజనాత్మకత ఎంతో అవసరమని, వారిలో దాగివున్న మేధస్సుకు మరీంత పదును పెట్టాలని జిల్లా ప్రిన్సిపల్ సినయర్ జడ్జి అబ్దుల్ జావీద్ పాష శుక్రవారం పేర్కొన్నారు. స్థానిక శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ పాఠశాలలో "టాలెంట్ ఒడిస్సి"ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ యొక్క నైపుణ్యాలను ప్రదర్శిస్తూ వివిధ రకాల నమూనాలను, ప్రాజెక్టులను చూపరులను అబ్బురపరిచేలా తయారు చేశారు. చిన్న వయస్సులోనే ఎంతో విజ్ఞానంతో వారు ప్రదర్శించిన ప్రతిభను అనేక మంది కొనియాడారు. అనంతరం జిల్లా ప్రిన్సిపల్ సీనియర్ జడ్జి అబ్దుల్ జావీద్ పాష, పాఠశాల డైరెక్టరులన కొండా శ్రీధర్‌రావు, కొండా కృష్ణవేణిలు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ప్రిన్సిపల్ సీనియర్ జడ్జి అబ్దుల్ జావీద్ పాష మాట్లాడుతూ..... సమాజానికి పిల్లలు చాలా ముఖ్యమని పంచేంద్రియాల నుండి గ్రహించే విజ్ఞానం మరిచిపోనిదని అన్నారు. మనిషి విజయాన్ని సాధించడానికి కావాల్సిన విషయాలను వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ విద్యార్థులు ఆటలు ఆడితే ఆనందం దానితో ఆరోగ్యం, అంకితభావం కలుగుతుందన్నారు. అనంతరం విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికితీసే విధంగా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న రెజొనెన్స్ యాజమాన్యాన్ని అభినందించి పిల్లలలో స్ఫూర్తిని నింపారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ... ప్రతి విద్యార్థిలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసి వాటి ద్వారా విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్‌ను అందించడమే తమ పాఠశాల లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కొండా కృష్ణవేణి, ప్రధానోపాధ్యాయులు ఎం ప్రసన్నరావు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## టీబీజీకేఎస్ పోటీ చేయడం లేదనే నిర్ణయంతోనే రాజీనామా

- కాంగ్రెస్ చేరిన టీబీజీకేఎస్ నాయకులు

కొత్తగూడెం, డిసెంబర్ 22 – ప్రభాతవార్త:

సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండాలని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం నిర్ణయం తీసుకోవడం వల్ల అధినాయకత్వం రాజీనామా ఇవ్వడంతో తెలంగాణ బొగ్గుగని కారఖ్మిక సంఘానికి కొత్తగూడెం ఏరియా నాయకులు రాజీనామా చేయడం జరిగింది. కొత్తగూడెం ఏరియా నాయకులు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలువు మేరకు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఏరియా, కార్పొరేట్ టీబీజీకేఎసఖ్ నాయకులు కాంగ్రెస్ పార్టీ, ఐఎన్‌టీయూసీ ట్రేడ్ యూనియన్‌లోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, డాక్టర్ శంకర్ నాయక్, కార్తీక్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... ప్రతీ ఒక్కరూ ఐఎన్‌టీయూసీ ట్రేడ్ యూనియన్ గెలుపునకు కృషి చేయాలని, భవిష్యత్తులో సింగరేనిలో యువ ఉద్యోగులను దృష్టిలో పెట్టుకొని వారిని కలుపుకొని ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంతోటి నాగేశ్వరరావు, చెన్నకేశవరావు, గోపు కుమారస్వామి, మోహన్‌రెడినడ, చిలక రాజయ్య, గౌస్, చెరిపల్లి నాగరాజు, శనిగరపు శంకర్, ఎండీ సత్తార్‌పాషా, శనిగరపు కుమార్, నటరాజ్, జలిలన కిరణ్, భీముడు, మురళీకృష్ణ, శ్రీనివాస్, భరత్, శేఖర్, నాగప్రకాష్, యూసుఫ్, రఫీ, గుగ్గిల్ల శ్రీనివాస్, వెజ్జాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైడేను పకడ్బందీగా చేపట్టాలి



-కమిషనర్ ఆదర్శ్‌సురభి

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :

డ్రై డేను పకడ్బందీగా చేపట్టాలని ఖమ్మం మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్‌సురభి అధికారులను ఆదేశించారు. శుక్రవారం డ్రైడేను పురస్కరించుకుని ముస్తఫానగర్‌లో పర్యటించి ప్రజల్లో డెంగ్యూ దోమల నియంత్రణ సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఇంటింటికి తిరుగుతూ వృధాఆ ఉన్న వస్తువులు, నీరు నిల్వ ఉన్న వస్తువుల ప్రదేశాలు పరిశీలించి నీటి నిల్వతో డెంగ్యూ దోమలు వృద్ధి చెందుతాయని, నీటి నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వాటర్ బాటిళ్ళు, మట్టి కుండలు, మట్టి ఇతర పాత్రలు, వస్తువులను పరిశీలించి నీరు చేరకుండా జాగ్రత్తలు చేపట్టాలని, కేవలం మన ఇల్లు కాకుండా, పరిసరాలు పరిశుభ్రంగా నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని ఆయన తెలిపారు. థాంక్యూ ఈడీస్ ఈజిప్టే అనే దోమకాటు వల్ల డెంగ్యూ వ్యాధి వస్తుందని, నవజాత శిశువులు, గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలు, వృద్ధులు, వ్యాధి నిరోధక శక్తి తక్కువ కలిగి ఉన్న వారికి ఈ వ్యాధి సోకే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఆయన అన్నారు. దోమల నియంత్రణతో వ్యాధి రాకుండా జాగ్రత్త పడవచ్చని తెలిపారు. ప్రతి మంగళ, శుక్రవారాలు డ్రైడేలుగా పాటించాలని, ఆ రోజుల్లో ఇల్లు, ఇంటి పరిసరాలలో నిల్వ ఉన్న నీటిని తొలగించడం, నీటిలో ఉన్న నీటి తొట్టెలు, సిమెంట్ కుండీలు, డ్రమ్ములలో ఉన్న నీటిని మొత్తం పారబోసి, శుభ్రంగా కడిగి, ఆరబెట్టిన తరువాత నీరు నింపుకోవాలన్నారు. దీని వల్ల ఈడీస్ దోమ జీవిత చక్రానికి అంతరాయం ఏర్పడి, లార్వాలు అంతరిస్తాయన్నారు. దోమల నియంత్రణలో ప్రజలు పాలుపంచుకోవాలని కమీషనర్ తెలిపారు. పనికి రాని గుంతలను, లోతట్టు ప్రదేశాలను, వాడని బావులను పూడ్చి నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. దోమల నివారణకు యాంటీ లార్వా కార్యాచరణ చేయాలని, నీరు నిల్వ ఉన్న చోట ఆయిల్‌బాల్స్ వేయాలని, ఫాంగింగ్ నిర్వహించడం ద్వారా వృద్ధిని కట్టుడికి చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు.






## భారతీయ గణిత మేధావి శ్రీనివాస్ రామానుజన్

సర్వజ్ఞలో ఘనంగా గణితశాస్త్ర దినోత్సవం

ఖమ్మం విద్యా విభాగం,డిసెంబర్ 22, ప్రభాతవార్త ః

ఖమ్మం వీడీయోస్ కాలనీలోని సర్వజ్ఞ పాఠశాలలో ఘనంగా శ్రీనివాసరామానుజన్ జయంతి వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా పాఠశాల డైరెక్టర్లు రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదుపరి శ్రీనివాసరామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మాథ్స్ టాలెంట్ పరీక్ష, మాథ్స్ ఎక్స్పో, క్విజ్, గణిత శాస్త్రానికి సంబంధించిన నమూనాలను ప్రదర్శించారు. వీటికి సంబంధించిన పోటీలను నిర్వహించి విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నీలిమ, డైరెక్టర్ ఆర్వీ నాగేంద్రకుమార్, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## త్రివేణిలో ఘనంగా శ్రీనివాస్ రామానుజన్ జయంతి వేడుకలు


ఖమ్మం విద్యావిభాగం, డిసెంబర్ 22, ప్రభాతవార్త ః



శ్రీనివాసరామా నుజన్ జయంతి సందర్భంగా గణితశాస్త్ర దినోత్సవాన్ని త్రివేణి పాఠశాలలో ఘనంగా శుక్రవారం నిర్వహి ంచారు. ప్రైమరీ ఫౌండేషన్ ఇంపాక్ట్ విభాగాల విద్యార్థిని విద్యార్థులకు వేరువేరుగా క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహు/మతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డా॥ గొల్లపూడి వీరేంద్రచౌదరి, ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సీఆర్‌వో కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, అశోక్, క్యాంపస్ ఇన్‌చార్జీ చార్లెస్ సందీప్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన రెడ్డి సంక్షేమ సమాఖ్య నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్22ః



రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని హైదరాబాద్‌లోని సచివాలయం నందు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శుక్రవారం మణుగూరు మండల రెడ్డి సంక్షేమ సమాఖ్య అధ్య క్షులు ముల్లంగి శివారెడ్డి, రెడ్డి సమాఖ్య నాయకులు సూరం శేఖర్‌రెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మణుగూరు మండల కేంద్రంలో ఈనెల 24న ఏర్పాటు చేయనున్న వనభోజన మహోత్సవ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఆహ్వానించినట్లు వారు తెలిపారు.




## గ్యాస్ కనెక్షన్లకు కెవైసి తప్పనిసరి

**సాయి గ్యాస్ ఏజెన్సీస్ మేనేజర్ గణేష్**

*పినపాక, డిసెంబర్ 22, ప్రభాతవార్త*



ప్రజలు ఇంటి అవసరాలకు ఉపయోగించే డొమెస్టిక్ గ్యాస్ కనెక్షన్లకు ఈకెవైసిని తప్పని సరిగా చేయించాలని సాయి గ్యాస్ ఏజెన్సీస్ మేనేజర్ గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఇ.బయ్యారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈ కెవైసి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఉచితంగానే ఈ కెవైసి సౌకర్యాన్ని గ్యాస్ వినియోగదారులకు అందజేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా చివరి తేదీ అంటూ ఏమీ లేదని, వినియోగదారులు అనవసరమైన భయాలు వీడాలని, ఇంటింటికి వెళ్లి ఈ కెవైసి సైతం చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హామీలో భాగంగా అమలు చేసే రూ.500లకే గ్యాస్కు దీనికి సంబంధం లేదన్నారు. ఎంతమంది వినియోగదారులు గ్యాస్ వినియోగిస్తున్నారు అనే అంశంపై మాత్రమే ఈ కెవైసి చేస్తున్నామని తెలిపారు. బయో మెట్రిక్ విదానం కాని, కంటిచూపు పద్దతిలో కాని ఈ కెవైసి చేస్తున్నట్టు తెలియజేశారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్యాస్ డీలర్లు శ్రీను, వినియోగదారులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ చేసిన ఇసుక సీజ్

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్22:*



మణుగూరు మండలంలోని విజయనగరం గ్రామంలో అక్రమంగా తరలిచి నిల్వ ఉంచిన ఇసుకను శుక్రవారం మణుగూరు తహసీల్దార్ సీజ్ చేశారు. మండలంలోని విజయనగరం గ్రామంలో మణుగూరు తహసీల్దార్ రాఘవరెడ్డి అక్రమ ఇసుక నిల్వలు గుర్తించి రెవెన్యూ సిబ్బందితో కలసి సుమారు 25 ట్రిప్పుల ఇసుకను సీజ్ చేసినట్లు తెలిపారు.

## 24న కమ్మ మహాజన వన మహోత్సవం

*మణుగూరు, ప్రభాతవార్త క్రైమ్, డిసెంబర్22:*



ఈనెల 24న కమ్మ మహాజన సంఘం వన మహోత్సవం కార్యక్రమాన్ని మణుగూరు మండల కేంద్రంలోని అర్బన్ పార్కు రథంగుట్ట వద్ద నిర్వహిస్తున్నట్లు మండల కమ్మ మహాజన సంఘం సభ్యులు శుక్రవారం తెలిపారు. మణుగూరు మండల పరిధిలోని కమ్మ మహాజన సంఘం సభ్యులు వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# ఘనంగా గణిత దినోత్సవం

*పినపాక, డిసెంబర్ 22, ప్రభాతవార్త*



జాతీయ గణిత దినోత్సవాన్ని మండల వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇ.బయ్యారం క్రాస్రోడ్డులో గల ఎక్సలెంట్ బాషా హైస్కూల్ రాధిక కాన్సెప్ట్ హైస్కూల్లో గణిత భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గణిత ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఇండియన్ మ్యాథమెటికల్ జీనియస్ శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటారని విద్యార్థులకు వివరించారు. గణిత శాస్త్రం అభివృద్ధి, మానవాళి పెరుగుదలతో దాని ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. వేడుకల్లో భాగంగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాల వేసి నివాళ్లర్పించారు. గణిత ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎక్సలెంట్ గ్రూప్ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ఎండి యూసఫ్ షరీఫ్, డైరెక్టర్స్ ఎండి ఖాదర్, ఎండి.యాకుబ్ షరీఫ్, ముక్కు నర్సారెడ్డి, బండారు నరేంద్ర, ప్రిన్సిపాల్ అంకం సురేష్, రాధిక హైస్కూల్ కరస్పాండెంట్ మధుసూదన్ రెడ్డి, ప్రిన్సిపాల్ నిరోషా రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్యలో గణితశాస్త్ర దినోత్సవం

*మణుగూరు, ప్రభాతవార్త క్రైమ్, డిసెంబర్22:*



మణుగూరు మండల కేంద్రంలోని శ్రీచైతన్య స్కూల్ నందు శుక్రవారం గణితశాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి నెల డిసెంబర్22న ప్రముఖ గణితశాస్త్ర వేత్త శ్రీనివాస రామానుజన్ పుట్టిన రోజు సందర్భంగా గణితశాస్త్ర దినోత్సవం జరుపుకుంటున్నట్లు ప్రిన్సిపాల్ సాయి కృష్ణప్రసాద్ తెలిపారు. తొలుత గణితశాస్త్ర ఉపాధ్యాయులు యం.నరేష్, ఎన్. నరేష్, ఐ.నరేష్, స్వప్న, రమ్యలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీన్ నరేష్. ఇంచార్జ్ భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీతారాముల వారికి పట్టువస్త్రాలు సమర్పణ

**-సమర్పించిన శేశెట్టి సాంబశివరావు, శారద దంపతులు**

*చర్ల ప్రభాతవార్త:*



నేడు తెల్లావారి జామున ముక్కోటి ఏకాదశి సందర్భంగా వైకుంఠ ఉత్తర ద్వార దర్శనం శ్రీ సీతారామ లక్ష్మణ భక్తాంజనేయ స్వామివారికి చర్ల రోడ్డు నెం.1 మెయిన్ రోడ్డులో గల శేశెట్టి సాంబశివరావు, శారద దంపతులచే మంగళవాయిద్యాలతో స్వామివారి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, పిల్లలు, పెద్దలు, బొజ్జ తాతారావు, డాక్టర్ రంగా, గిన్నెల నరసయ్య, గోరింట్ల వెంకటేశ్వరరావు, దల్లి సత్యనారాయణ రెడ్డి, ఆకుల సర్వేశ్వరరావు, రంగు వెంకన్న, ఆలయ కమిటీ సభ్యులు వీర్రాజు స్వామి, మాస్టర్ జైశ్రీరామ్, జైశ్రీరామ్ అనే నినాదంతో మారుమోగిన ఊరేగించారు.

# తెలంగాణ రాష్ట్ర యు-16 జట్టుకు భద్రాద్రి క్రీడాకారుడు ఎంపిక

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త:*



ప్రస్తుతం గుజరాత్‌లో బీసీసీఐ ద్వారా నిర్వహించబడుతున్న దేశంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన జూనియర్ క్రికెట్ టోర్నమెంట్‌లలో ఒకటైన విజయ్‌మర్చంట్ ట్రోఫీకి భద్రాచలం పట్టణానికి చెందిన వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ అయిన కె.రామ్ పార్థవ నాయుడు, తెలంగాణ అండర్ -16 రాష్ట్ర జట్టు తరపున ఆడటానికి ఎంపిక అయ్యాడు. భద్రాచలంలో పుట్టి పెరిగిన రామ్ 7వ తరగతి వరకు క్రాంతి విద్యాలయంలో చదివి క్రికెట్‌పై మక్కువతో హైదరాబాద్‌లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నాచారం బ్రాంచ్‌లో జాయిన్ అయ్యాడు. 2022-23 సంవత్సరానికి గాను హెచ్‌సీఏ స్కూల్ లీగ్ మ్యాచ్‌లో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ తరపున 183(27 ఫోర్స్) సెంచరీతో అత్యధిక వ్యక్తిగత స్కోర్‌ని సాధించాడు. అంతేకాకుండా 2022-23 ఢిల్లీలో ఎంఎస్ ధోని అకాడమీ నిర్వహించిన ఎంఎస్ ధోని క్రికెట్ టోర్నీకి, 2023 జనవరిలో వివిధ దేశాల నుండి వచ్చిన జట్లతో లక్నోలో సిటీ మొంటెస్సోరి స్కూల్ నిర్వహించిన 6వ ఇంటర్నేషనల్ స్కూల్ లీగ్‌కి తెలంగాణ తరపున ప్రాతినిధ్యం వహించాడు. ఈ క్రమంలో రామ్ పార్థవ్ 2023-24 సంవత్సరానికి గాను లీగ్ మ్యాచ్‌లలో రెండు సెంచరీలు, అక అర్థ సెంచరీతో అద్భుతంగా రాణించాడు. అంతే కాకుండా మే నెలలో హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో హెచ్‌సీఏ నిర్వహించిన ఓపెన్ సెలక్షన్‌లో రాష్ట్రం నుండి సుమారు 1500 మంది ఆటగాళ్లు పోటీపడగా నాలుగు పర్యయయాలు వడపోతల తర్వాత 30 మంది ఆటగాళ్లలో ఒకటిగా హెచ్‌సీఏఈ స్టేట్ క్యాంప్‌కి సెలెక్ట్ అయ్యాడు. అలాగే హెచ్‌సీఏ నిర్వహించిన విజయ్‌మర్చంట్ ప్రాబుబుల్ మ్యాచ్‌లో ఓపెనర్‌గా వచ్చి అజేయ శతకంతో పాటు కీపర్‌గా 7 క్యాచ్‌లు తీసుకుని, వికెట్ కీపర్, బ్యాట్స్‌మెన్‌గా స్టేట్ టీమ్‌లో స్థానం సంపాదించాడు. రామ్ తన క్రికెట్ శిక్షణ గురించి మాట్లాడుతూ.. 2019 నుండి ఇప్పటి వరకు తనకు క్రికెట్‌లో శిక్షణ ఇచ్చిన తన గురువు యాసీన్ బేగ్ అని, నాకు ఆట మీద ఉన్న మక్కువని చూసి, తన నుండి ఎటువంటి ఫీజు ఆశించకుండా తనకి ఉచితంగా శిక్షణ ఇచ్చారని, తనని మనసికంగా, శారీరకంగా ఎంతో దృఢంగా తీర్చిదిద్దారని, తన గురువు వల్లనే తాను ఈరోజు రాష్ట్రానికి ప్రతినిధ్యం వహించగలుగుతున్నానని రామ్ తెలిపాడు. క్రికెటర్‌గా సాధన చేస్తున్న ఇంత తక్కువ సమయంలోనే రాష్ట్రానికి ప్రతినిధ్యం వహించడం నిజంగా తన అదృష్టంగా భావిస్తున్నా అని, ఇది అంతా తన గురువు చలవే అని, అంతే కాకుండా తనకి క్రికెట్‌లో ఓనమాలు నేర్పిన బుజ్జి సార్‌కి, తనకు ఎప్పుడూ అమూల్యమైన సూచనలు, సలహాలు ఇస్తూ తనని ప్రోత్సాహిస్తుండే లల్లూకి, ప్రాక్టీస్ సీసన్‌లో మెలకువలు నేర్పిన సబ్బుకి నేను ఎప్పుడు రుణపడి ఉంటానని రామ్ తెలిపాడు. ఇకముందు కూడా జాతీయస్థాయి, అంతర్జాతీయ స్థాయిలో రానించడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నానని, దానికోసం శక్తివంచన లేకుండా కృషిచేస్తానని, తప్పకుండా క్రికెట్‌లో మంచి ఫలితాలను సాధిస్తానని, ఆ భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామివారి దీవెనలు, పెద్దల ఆశీర్వచనాలు ఎల్లప్పుడు తనపై ఉండాలని కోరుకుంటున్నట్లు రామ్ తెలిపారు.

# ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రప్రభుత్వం






**మహబూబాబాద్‌నెహ్రూసెంటర్,డిసెంబర్22,ప్రభాతవార్త**

పార్లమెంట్‌లో బిజెపి కేంద్రప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నారని వామపక్ష పార్టీలు సిపియం, సిపిఐ, సిపిఐ(ఎం.ఎల్) ప్రజాపంథా, సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసీ నాయకులు విమర్శించారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్లమెంటులో అగంతకులు చేసిన దాడికి కేంద్ర మోడీ సర్కార్ పూర్తి బాధ్యత వహించాలని చెప్పిన సభ్యులను సస్పెండ్ చేసి దేశ రాజ్యాంగం, రాజ్యాంగ హక్కులను, ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారన్నారు. మతతత్వ ఆర్ఎస్ఎస్ విధానాలను కేంద్రప్రభుత్వం అవలంబిస్తూ దేశంలోని బడుగుబలహీన వర్గాల ప్రజలను అణగదొక్కడానికి తీవ్రంగా ప్రయత్నిస్తుందన్నారు. ప్రశ్నించిన పార్లమెంట్ సభ్యులను సస్పెండ్ చేస్తూ రాజ్యాంగ విరుద్ధంగా బిజెపి పాలన సాగిస్తుందని, పార్లమెంట్‌లో భద్రతా లోపం వల్ల జరిగిన దాడి మోడీ సర్కార్ యొక్క అసమర్ధతకు నిదర్శనం అని మండిపడ్డారు. దీనికి పూర్తిగా కేంద్రప్రభుత్వమే బాధ్యత వహించాలని చెప్పిన 149మంది పార్లమెంట్ సభ్యులను సస్పెండ్ చేయడాన్ని వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు సాదుల శ్రీనివాస్, విజయ్‌సారధి, ఆకుల రాజు, అజయ్ సారధి, బానోత్ సీతారాం, పెరుగు కుమార్, గుజ్జు దేవేందర్, సూర్యం, హలావత్ లింగన్న, గౌని ఐలయ్య, కొత్తపల్లి రవి, లక్ష్మయ్య, రాజన్న, శ్రావణ్, యాకయ్య, చైతన్య, హేమనాయక్ తదితరులు పాల్గొన్నారు.

----

# బిఆర్ఎస్ అక్రమాలపై సీబిఐతో విచారణ చేయించాలి



**మహబూబాబాద్‌నెహ్రూసెంటర్,డిసెంబర్22,ప్రభాతవార్త**

గత పది సంవత్సరాలుగా పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన బిఆర్ఎస్ సర్కార్‌పై సిబిఐతో విచారణ చేయించాలని జాతీయ బిసి సంక్షేమసంఘం రాష్ట్ర కార్యదర్శి, కాంగ్రెస్ జిల్లా నాయకులు శంతన్‌రామరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం సంబందిత లేఖను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి పోస్టు చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో విద్యార్థులు, మేధావుల బలిదానాల పునాదులపై నిర్మితమైన తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా హక్కులను కాలరాస్తూ అభివృద్ధి పేరుతో ఆర్థిక విధ్వంసం చేశారన్నారు. న్యాయమైన పాలన అందించాల్సిన బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరి తలమీద సుమారు 2లక్షల అప్పుల కుంపటిని పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఊరికి ఒక్కరిద్దరికి సంక్షేమ పథకాలు ఇచ్చి రాష్ట్రాన్ని బాగు చేసినట్లు గొప్పలు చెప్పుకోవడం వారికే చెల్లుతుందని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ చేసిన అప్పులపై సిపిఐతో విచారణ చేయించి ప్రజలకు వాస్తవాలు తెలియవరుచాలని ముఖ్యమంత్రిని కోరారు. ఏది ఏమైనా పదేండ్ల నిరంకుశ పాలనకు చరమగీతం పాడిన ప్రజలు వారి చేసిన అవినీతిపై విచారణ చేపట్టాలని కోరుకుంటున్నారని అన్నారు.

## ఘనంగా కాకా జయంతి వేడుకలు

**మహబూబాబాద్,డిసెంబర్22,ప్రభాతవార్త**

జిల్లాకేంద్రంలోని ఏఐసిసి ఆదివాసి కాంగ్రెస్ వైస్‌చైర్మన్, రాష్ట్ర ఆదివాసి చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్ క్యాంపు కార్యాలయంలో టిపిసిసి ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం వెంకటస్వామి(కాకా) జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్‌నాయక్ మాట్లాడుతూ కాకా అత్యంత నిరుపేద కుటుంబంలో జన్మించి మెట్రిక్యూలేషన్ పూర్తి చేసి ఒక పక్క కుటుంబ బాధ్యతలు మోస్తూనే మరోపక్క నిజాం వ్యతిరేక పోరాటాలను ముందుండి నడిపించాడన్నారు. తెలంగాణ అంశం వచ్చిన ప్రతి సందర్భంలో తెలంగాణ పక్షాన నిలబడి కొట్లాడి తెలంగాణ వచ్చేంతవరకు నేను జీవిస్తానని తెలంగాణను కళ్లారా చూసిన వ్యక్తి వెంకటస్వామి అన్నారు. హైద్రాబాద్‌లో అడ్డా కూలీల పక్షాన, సింగరేణికార్మికుల పక్షాన కార్మిక నేతగా అనేక ఉద్యమాలు నిర్వహించాడన్నారు. అదేవిధంగా రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా, ఏడు పర్యాయాలు ఎంపిగా పనిచేసి దేశంలోనే పేరెన్నిక దగ్గ రాజకీయ నాయకులలో ఒకరిగా, ఇందిరాగాంధీ కుటుంబానికి అత్యంత సన్నిహితునిగా దాదాపు ఒక దశలో రాష్ట్రపతి వరకు ఎదిగిన వ్యక్తి కాకా వెంకటస్వామి అని కొనియాడారు. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ పౌరసరఫరాల కార్మికశాఖ మంత్రిత్వాన్ని నిర్వహించి ప్రైవేట్ సంస్థలోని కార్మికులకు కూడా పెన్షన్ విధానాన్ని ప్రపంచంలో మొట్టమొదటిసారిగా ప్రవేశపెట్టిన మహనీయుడు



వెంకటస్వామి అనిఅన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు వెన్నమల్ల వెంకటస్వామి, టిపిసిసి ఎస్సిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ తిప్పర్తి శ్రీధర్, జిల్లా ఓబిసి ఉపాధ్యక్షుడు చెన్న సీతారాములు, జిల్లా ఎస్టిసెల్ అధ్యక్షుడు బోడ రవినాయక్, పట్టణ ఎస్టిసెల్ అధ్యక్షుడు శంకర్‌నాయక్, ఆరేంద్ర వెంకటేశ్వర చారి, వార్డు కౌన్సిలర్ విజయ, యూత్ కాంగ్రెస్ నాయకులు గుగులోతు నరేష్ పాల్గొన్నారు.

## నేటి ఓటమి రేపటి గెలుపునకు బాటలు



**మహబూబాబాద్,డిసెంబర్22,ప్రభాతవార్త**

నేటి ఓటమి పాటాలు రేపటి గెలుపుకు బాటలు అని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదవి ఉన్నా లేకున్నా పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు. ప్రభుత్వ హామీల అమలుపై నిరంతరం పోరాటాలు చేస్తూ నియోజకవర్గంలోనే ఉంటూ ప్రతి కార్యకర్తకు అందుబాటులోఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఫరీద్, మార్నేని వెంకన్న, గద్దె రవి, పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, గోగుల రాజు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్షయా వ్యాధి నివారణపై అవగాహన సదస్సు



**సీరోలు, డిసెంబర్22,ప్రభాతవార్త**

మండలంలోని మన్నెగూడెం హెల్త్‌సెంటర్‌లో శుక్రవారం క్షయవ్యాధి నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా క్షయా సూపర్‌వైజర్ కె.వెంకన్న, విజయకుమారిలు మాట్లాడుతూ క్షయవ్యాది పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. క్షయ వ్యాది లక్షణాలు పొడిదగ్గు, ఆయాసం, నిరసం, రాత్రి జ్వరం తదితర లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలన్నారు. అదేవిధంగా గ్రామంలోని 7గురి క్షయవ్యాది శాంపిల్స్ సేకరించడం జరిగిందన్నారు. ఈ వ్యాది అంటువ్యాది కాబట్టి క్షయ వచ్చిన వారు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. తుమ్మినప్పుడు, ఊమి వేసేటప్పుడు, మూత్ర విసర్జన సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎ వెంకట్‌రావు, ఎం.ఎల్‌హెచ్‌పి రచనా, ఎఎన్ఎం నవీన, ఆశావర్కర్ సత్యవతి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రాముడి అక్షింతలతో ర్యాలీ



**గుండాల, డిసెంబరు 22 ప్రభాతవార్త :**

అయోధ్య శ్రీ సీతారామచంద్ర స్వామివారి అక్షింతలతో శుక్రవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఇటీవల జిల్లా కేంద్రంలో ప్రఖండల వారీగా పంపిణీ చేసిన అక్షింతలను మండలానికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా అయ్యప్ప దీక్షాపరులు అక్షింతలతో రామాలయానికి చేర్చారు. ఈ అక్షింతలను మండలంలోని అన్ని గ్రామాలలో ఇంటింటికీ పంపిణీ చేస్తామని ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. జనవరి 1వ తేదీనుండి అక్షింతలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాల ఉప సర్పంచ్ మానాల ఉపేందర్, వై రవి, గుండెబోయిన నాగరాజు, సురేశ్, శ్యామ్, సుధాకర్, శ్రీను, వై యాకయ్య, తీగల సురేశ్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని ఆత్మహత్యపై విచారణ చేయించాలి : టీఎన్ఎస్ఎఫ్

**ఇల్లందు,అర్బన్,డిసెంబర్22, ప్రబాతవార్త:**

కరీంనగర్ నగనూరు సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళశాలలో బిఎస్‌సీ చదవుతున్న సృజన ఆత్మహత్య పై ప్రభుత్వం విచారణ జరిపించాలనిటీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు చాందావత్ రమేష్ డిమాండ్ చేశారు. ,ఇంటింకి బయలుదేరుతున్నట్లు తల్లి,దండ్రులకుఫోన్ ద్వార సమాచారం అందించి ఇంటికి రాకుండానే హస్టల్ గదిలో ఫ్యానుకు ఉరి వేసుకోవటం అనే అనుమానాలకు తావిస్తుందన్నారు.తక్షణమే రాష్ట్రప్రభుత్వం విచారణ చేయించి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరకుండా కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం తగు విద్యార్థినిలకు భద్రత,భరోసా కలిపించాల్సిన అవసరం ఉందన్నారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన కొణిజర్ల కాంగ్రేస్ నాయకులు

**కొణిజర్ల,డిసెంబర్22,ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని హైదరాబాద్ సచివాలయంలో శుక్రవారం మండల కాంగ్రేస్ నాయకులు, పెద్దమునగాల సర్పంచ్ పరికపల్లి శ్రీనివాసరావు, వివిధ గ్రామాల నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పరికపల్లి మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రేస్ ప్రభుత్వం ద్వారా ప్రతిఒక్కరికి అభివృద్ధి ఫలాలు అందబోతున్నాయని, దానిలో భాగంగానే ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో ద్వారా ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు దిశగా ఏర్పాట్లు జరుగుతున్నాయని, సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మవద్దని తెలిపి కొణిజర్ల మండలంలో పలు సమస్యలపై మంత్రి పొంగులేటితో చర్చించామని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో పరికపల్లి శ్రీనివాసరావు, బానోతు నాగరాజు, పాపగంటి చిన్నబాబు, దేవరకొండలు, ఊటుకూరు రంజిత్, బోడా రాము తదితరులు ఉన్నారు.

# కంప్యూటర్ విద్యలో ప్రతిభకనబరచిన గిరిజన విద్యార్థులు

## అభినందించిన ప్రధానోపాధ్యాయులు




దమ్మపేట రూరల్, ప్రభాతవార్త : ఆధునిక ప్రపంచం వైపు పరుగులు తీస్తున్న విద్యారంగంలో గిరిజన విద్యార్థులు కంప్యూటర్ విద్యలో అత్యంత ప్రతిభను కనబరచి ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల అభినందనలు పొందారు. ప్రతిభ కనబరచిన విద్యార్థులకు అమేజాన్ ఫ్యూచర్ ఇంజనీరింగ్ వారిచే విలువైన బహుమతులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మీ, వార్డెన్ నాగమణి తదితర ఉపాధ్యాయ బృందం చేత శుక్రవారం అందించారు. మండలంలోని దుర్గం గొల్లగూడెం ఆశ్రమ గిరిజన బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవ కార్యక్రమాన్ని జరిపారు. విద్యార్థులు పాఠశాలలో రంగు రంగుల తో గణితం ముగ్గులు వేశారు. పాఠశాలలో గణిత దినోత్సవాన్ని ఓ పండుగ వాతావరణంలాగా జరుపుకున్నారు. ఆటలు పాటలు, గిరిజన డ్యాన్సులతో ఉపాధ్యాయులను అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మీ మాట్లాడుతూ గణితంలో విద్యార్థులు ప్రతిభను కనబరుస్తూ, మంచి మార్కులు సాధిస్తున్నారని అన్నారు. అదేవిధంగా గిరిజన విద్యార్థులకు అమేజాన్ ఫ్యూచర్ ఇంజనీరింగ్ విద్యలో కంప్యూటర్ పై మంచి అవగాహన కలిగిఉన్నారని అన్నారు. గత సంవత్సరం నుండి కంప్యూటర్ విద్య ఈ పాఠశాలలో ప్రారంభమైందన్నారు. గణిత పితామహుడు శ్రీనివాస రామానుజం జయంతి ఉత్సవాలను జరుపుకోవడం ఎంతోశుభసూచకం ఉన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు పోటీలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ఉపాధ్యాయులు ప్రోత్సాహక బహుమతులు అందించారు. ప్రతి విద్యార్థి విద్యలో రాణించాలని, అందుకు ఐటిడిఏ పిఓ ప్రతీక్ జైన్ చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమన్నారు. వార్డెన్ నాగమణి మాట్లాడుతూ కృషి పట్టుదల ఉంటే ఎంతటి స్థాయినైనా అధిగమించవచ్చునన్నారు. చిన్న వయస్సు నుండే ప్రతి విద్యార్థిలో పోటీ తత్వం రావాలని, అందుకోసం పట్టుదలతో విద్యను అభ్యసించాలని కోరారు. అదేవిధంగా కంప్యూటర్ విద్యలో రాణించిన విద్యార్థులకు శుభాకాంక్షలు, ఆశీర్వాదాలు అందించారు. కార్యక్రమంలో సరోజిని, జ్యోతి, అరుణ, తిరుపతమ్మ, పాపయ్య, కంప్యూటర్ శిక్ష భావన, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు



దమ్మపేట, డిసెంబర్ 22 ప్రభాతవార్త: మండల పరిధిలోని అంకంపాలెం గిరిజన గురుకుల బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో శుక్రవారం గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు తోలెం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రపంచ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి రోజున ప్రతీ ఏడాది గణిత దినోత్సవం జరుపుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా రామానుజం చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కాగా విద్యార్థులకు వ్యాస రచన, చిత్ర లేఖనం, క్విజ్, గణి రంగోలి పోటీలు నిర్వహించగా విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ రమాదేవి, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, రమణ, శ్యామల, వెంకట రమణ, కృష్ణ ప్రసాద్, అనుజ్ఞ, జ్యోతి, శ్రీను, గోపాల్, లత, సురేష్, రజని, సత్యవతి, రమేష్, శంకర్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# గీతాంజలి స్కూల్‌లో సరస్వతి విగ్రహావిష్కరణ




దమ్మపేట ఏజెన్సీ, ప్రభాతవార్త: స్థానిక గీతాంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో గణిత దినోత్సవం సందర్భంగా సరస్వతి విగ్రహాన్ని ప్రిన్సిపల్ మేడిది వెంకటరత్నం, వైస్ ఎంపిపి ధార మల్లిఖార్జునరావు, ఉప సర్పచ్ ధార యుగంధర్, కాంగ్రెస్ యువ నాయకులు చామర్తి గోపిశాస్త్రీల చేతుల మీదుగ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ చదువులతల్లి శ్రీ సరస్వతిదేవి విగ్రహావిష్కరణ చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. శుక్రవారం గొప్ప గణితశాస్త్ర వేత్త గణితమే జీవితంగా గడిపి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గణిత శ్రీ శ్రీనివాస రామానుజన్ జయంతి నాడు ఈ కార్యక్రమాన్ని తలపెట్టడం శుభపరిణామమని అన్నారు. గణిత శాస్త్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను పరిశీలించి విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు. గట్ల సర్వేశ్వరరావు, మేడిది రామకృష్ణ, గోపి, గౌరయ్య, నాయుడు బాబురావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు




మరిపెడ,డిసెంబర్22,ప్రభాతవార్త: మరిపెడ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల సీతారాంపురం పాఠశాలలో శుక్రవారం జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు అబ్బూరి సునిల్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు గణితం ద్వారా తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు గణితంకు సంబంధించిన కనీస పరిజ్ఞానాన్ని కలిగి ఉండాలని కోరారు. పాఠశాల గణిత ఉపాధ్యాయులు విజయలక్ష్మి, మేరీ షీలా, ప్రసాద్‌లను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానిం చారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, రంగోలీ, క్విజ్, చిత్రలేఖన పోటీలను నిర్వహించి విజేతలకు బహుమ తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మురళీ కృష్ణ, భూమా వెంకటేశ్వర్లు, జేవియర్, శ్రీశైలం, ఇందిరా, కేదారి, అను రాధ, శంకర్, ప్రేమ్‌సాగర్, హరి, మధుకర్, రాజకుమారి, పాల్గొన్నారు.

## వీరయ్యకు సముచిత స్థానం కల్పించండి




అన్నపురెడ్డిపల్లి, డిసెంబరు 22, ప్రభాతవార్త: మాజీ శాసన సభ్యులు పొదెం వీరయ్యకు కాంగ్రెస్ అధిష్టానం పార్టీలో సముచిత స్థానం కల్పించాలని మండల అధ్యక్షులు వనమాగాంధీ కోరారు. శుక్రవారం మండల నాయకులు పర్సా వెంకటేశ్వరరావు, భీముడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీకోసం జీవితాన్ని అంకితం చేసి, మచ్చలేని నాయకునిగా ప్రజలకు సేవలు చేసినభద్రాచలం మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్యకు ఎమ్మెల్సీ ఇచ్చి సముచిత స్థానం కల్పించాలని, గత 10సంవత్సరాలుగా కాంగ్రెస్‌పార్టీ అధికారంలో లేకపోయినా, ప్రలోభాలకు లొంగకుండా పార్టీని నమ్ముకునిపార్టీ ఎదుగుదల కోసం కృషి చేశారని, 2018 ఎన్నికలలో ప్రత్యర్ధిపై పదిహేనువేల మెజారిటీతో గెలిచారని, 2013 ఎన్నికలలో స్వంతపార్టీ నాయకుల వెన్నుపోటు వల్ల ఓటమి పాలైన ఆయనను పార్టీ గుర్తించాలని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్యాబినెట్లో ఎమ్మెల్సీ కోటాలో మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోడా పద్మ, స్థానిక నాయకులు వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, రాజు, జమలయ్య తదితరులు పాల్గొన్నారు.




## నేడు మండలంలో ఎమ్మెల్యే జారె పర్యటన

### క్రిస్మస్ కానుకలు పంపిణీ చేయనున్న జారె



దమ్మపేట, డిసెంబర్ 22 ప్రభాతవార్త: అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ నేడు అనగా శనివారం నియోజకవర్గంలోని పలు మండలాల్లో పర్యటించనున్నారు. ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి పర్యటన వివరాలను తెలియజేశారు. ముందుగా నియోజకవర్గంలోని చండ్రుగొండ మండలంలోని మద్దుకూరు గ్రామంలో గల ఆలయంలో జరుగు అన్నదాన కార్యక్రమంలో పాల్గొననున్నారు. అనంతరం దమ్మపేట మండలంలోని ముష్టిబండ, దమ్మపేట గ్రామంలో క్రైస్తవులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రిస్మస్ కానుకలను క్రైస్తవ సోదరులకు పంపిణీ చేయనున్నారు. అదే విధంగా అశ్వారావుపేటలో కూడా జరుగు క్రిస్మస్ కానుకల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె పాల్గొననున్నారని కావున కాంగ్రెస్ నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై ఎమ్మెల్యే పర్యటన విజయవంతం చేయాలని కోరారు.

## పట్టణ ఆర్యవైశ్యుల ప్రత్యేక సమావేశం



దమ్మపేట, డిసెంబర్ 22 ప్రభాతవార్త: మండల కేంద్రం దమ్మపేటలో శుక్రవారం దమ్మపేట పట్టణ ఆర్యవైశ్యులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఆర్యవైశ్య సంఘ బలోపేతం, భవిష్యత్‌లో చేపట్టాల్సిన కార్యక్రమాలు, ఇతర అంశాలపై ఆర్యవైశ్య ప్రముఖులు చర్చించుకున్నారు. ఇటీవల కాలంలో ఆర్యవైశ్యులు సమావేశం కావడానికి కుదరక పోవడంతో ఈ ప్రత్యేక సమావేశం ఏర్పాటు



చేసుకున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆర్యవైశ్య ప్రముఖులు అత్తులూరి వెంకటరామారావు, దారా మల్లిఖార్జునరావు, దారా యుగంధర్, దారా ప్రసాద్, పసుమరిన సత్యనారాయణ, దారా కిషోర్, కక్కిరాల శివ, దారా నాగేశ్వరరావు, దారా శ్రీను, పసుమర్తి రమేష్, అత్తులూరి పోసి, చిన్ని ప్రసాద్, గుర్రం నాగు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రులు, ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నాయకులు

దమ్మపేట, డిసెంబర్ 22 ప్రభాతవార్త: హైదరాబాద్‌లో మంత్రులను, అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యేను దమ్మపేట మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పలువురు శుక్రవారం కలవడం జరిగింది. ఖమ్మం ఎమ్మెల్యేగా గెలిచి తెలంగాణ వ్యవసాయ, చేనేత మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తుమ్మల నాగేశ్వరరావును, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మరియు ఎమ్మెల్యే జారె ఆదినారాయణలను వారి చాంబర్‌లో కలుసుకొని పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఒకే గ్రామం నుండి ఇద్దరు ఎమ్మెల్యేలుగా గెలవడం అందులో ఒకరు మంత్రి పదవిని చేపట్టడం సంతోషకరంగా ఉందని కాసాని నాగ ప్రసాద్ పేర్కొన్నారు.

# నా భూమికి హక్కులు కల్పించండి

**ఇంజక్షన్ ఆర్డర్ కు అధికారులు సహకరించాలి**

**మాజీ ఆర్ టి కమిషనర్ పై చర్యలు తీసుకోవాలి**

*కారేపల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త :*
కారేపల్లి 60 సంవత్సరాలుగా భూమి పై హక్కు కలిగి ఉండి ప్రస్తుతం సేద్యం చేసుకుంటు డిజిటల్ పట్టాదారు పాస్ పుస్తకం కలిగివున్న భూమిపై మాజీ ఐటి కమిషనర్ గుగులోతు శంకర్ నాయక్ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని భూమికి సంబంధించి ఇంజక్షన్ ఆర్డర్ కూడా కోర్టు ద్వారా తీసుకోవ5ట జరిగిందని అధికారులు తనకు న్యాయం జరిగేలా సహకరించాలని బాధిత రైతు పచ్చిపాల భద్రయ్య కుటుంబ సభ్యులు తెలిపారు సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామ సమీపంలో గల చేను వద్ద శుక్రవారం వివిధ పార్టీల నతాయకులతోపాటు బాధిత రైతులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో బాధిత రైతు పచ్చిపాల భద్రయ్య కుటుంబ సభ్యులు మాట్లాడుతూ 548 బై 37 ఆ నాటుగులో ఒక ఎకరం 20 గుంటల భూమి మా తండ్రి వారసత్వంగా వచ్చిందన్నారు గత 50 సంవత్సరాలుగా భూమిని సాగు చేసుకుంటూ జీవనం కొనసాగొస్తున్నామన్నారు అయితే నా వాటా భూమిని నేనే సాగు చేసుకుంటున్నానని ఎవరికి విక్రయించలేదన్నారు ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో నా భూమిలో పత్తి సాగు చేశాను అన్నారు అయితే తప్పుడు సమాచారంతో నా భూమిని



తన పలుకుబడితో శంకర్ నాయక్ మమ్మల్ని బెదిరించి సాగు చేసిన పత్తి చేను దున్ని వేరొకరికి మిర్చి తోటకు కౌలుకి ఇచ్చారన్నారు అయితే ఈ భూమికి సంబంధించి మా దగ్గర ఉన్న సమాచారాన్ని కోర్టు ద్వార కేసు వేయడంతో మాకు ఇంజక్షన్ ఆర్డర్ లభించిందన్నారు కాగా ఆర్డరన ను అమలు చేయాలని అధికారులను కోరిన మాకు సహచారించట్లేదని ఆరోపించారు తమకు న్యాయం జరగాలని అధికారులను కోరుతున్నారు అదేవిధంతగా పలువురు బాధితులు మా భూములకు సంబంధించి న్యాయం జరిగేలా చూడాలని తెలిపారు బాధిత రైతులకు న్యాయం జరిగేలా అధికారులు చూడాలని తప్పుడు సమాచారంతో దొడ్డి దారిలో భూమిపై హక్కులు పోందిన శంకర్ నాయక్ పై చర్యలు తీసుకోవాలని కోరారు బాధిత రైతులను ఇబ్బందులకు గురి చేయడం సరి కాదన్నారు ఆ భూమిని నమ్ముకుని జీవిస్తున్న కుటుంబాన్ని బలవంతంగా భూముల లాక్కోవాలని చూడటం సరికాదన్నారు ఈ సమావేశంలో వివిధ పార్టీల నాయకు కొండబోయిన నాగేశ్వరరావు పచ్చిపాల వెంకట్ అడ్డ గోడ ఐలయ్య డేగల ఉపేందర్ ఎండి అనీఫ్ ధారావత్ బద్రు నాయక్ జాల సాంబ తదితరులు పాల్గొన్నారు.

# పపంచ శాంతి మార్గమే ప్రభువు యేసు బోధనలు

**చింతలపాడు లో సెమీ క్రిస్మస్**

**వేడుకలు :పాస్టర్ ఎలియా**

*కారేపల్లి,డిసెంబర్ 22, ప్రభాతవార్త :*
పంచ శాంతి మార్గం ప్రభూ యేసు బోధనలని ముందు తరాలకు మార్గదర్శకాలుగా నిలుస్తాయని ఏజీ సీఎం పాస్టర్ ఏలియా అన్నారు అన్నారు సింగరేణి మండలం చింతలపాడు గ్రామంలో శుక్రవారం క్రిస్మస్ ఆరాధన నిర్వహించారు ఈ క్రిస్మస్ సందర్భంగా ఏజీ సీఎం వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ ఏలియా ఉపదేశిస్తూ క్రీస్తు పుట్టుక అన్ని వర్గాల వారికి సంతోషాన్ని కలిగిస్తుంది అన్న మాట క్రిస్తు ఈ లోకంలో పుడతారని క్రిస్తు పూర్వం 500 సంవత్సరాల క్రితం గౌతమ బుద్ధుడు చెప్పినట్లు ఆధారాలు ఉన్నాయి దేవుడు మనుషులను నీతిమంతులుగా సూచించారు అయితే నరులు తంత్రములను కలగజేసుకొని చెడిపోయి ఉన్నారని బైబిల్ తెలియజేయుచున్నది దేవుడు పరిశుద్ధుడు అనగా పాపము లేనివాడై ఉన్నాడు



కనుక దేవుడు మాటలను పాపము లేని పరిశుద్ధలుగా సూచించి ఉన్నారు అయితే దేవుని ఆజ్ఞ అతిక్రమించి మానవుడు పాపము చేసి ఉన్నాడు ఏ రీతిగా పాపము చేసిన మొదటి మానవులైన ఆదాము అవ్వాలి. ఏదోను తోట నుండి గెంతీ వేయబడిన అని బైబిల్ తెలియజేస్తుందన్నారు మరిణించిన ప్రతి మానవుడు నరకానికి వెళుతున్నాడు నరకము నుండి తప్పించడానికి తప్పించడానికి ఆత్మ స్వరూపుడైన ప్రభువైన ఏసుక్రీస్తు భూలోకములోనికి మానవుని రక్షించడానికి



2023 సంవత్సరాల క్రితం ఈ భూలోకంలో జన్మించారు చేయుటకు యేసయ్య తన ప్రాణములో కృత్వంగా సమర్పించి మరణించి తిరిగి లేచాడు ఏసుక్రీస్తు నందు విశ్వాసముంచిన ప్రతి ఒక్కరూ నరకం తప్పించబడి మోక్షమునకు చేరతారని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు ఈ వేడుకలో స్థానిక సంఘ కాపరి పాస్టర్ జాన్ వెస్లీ పాస్టర్ సత్యపాల్ పాస్టర్ సైమన్ పాస్టర్ థామస్ పాస్టర్ ఐజాక్ బెన్నీ పాల్గొన్నారు.

# మాలలు ఐక్యంగా పోరాడాలి

*కారేపల్లి,డిసెంబర్ 22, ప్రభాతవార్త :*
షెడ్యూల్ కులాలను అన్నదమ్ముల వలె కలిసున్నటువంటివారిని తమ రాజకీయ స్వలాభం కోసం విడదీయడమనేది సరైనది కాదని.. అలా విభజించే సమయం వస్తే మాలలందరూ ఐక్యంగా పోరాడాలని తలారి చంద్రప్రకాష్ అన్నారు. మాల మహానాడు జీతీయ వ్యవస్థాపక అధ్యక్షులు పోతుల విశ్వేశ్వరరావు 17వ వర్ధంతినీ కారేపల్లిలో శుక్రవారం ఘనంగా జరిపారు. మాల మహానాడు మండల కమిటీ కన్వీనర్ మైప పీరయ్య ఆధ్వర్యంలో పోమందుల రాములు



జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తలారి చంద్రప్రకాష్ హాజరై ప్రసంగించారు. మాల మహానాడు అన్నది మాలల హక్కు కోసం, షెడ్యూల్ కులాల ఐక్యత హక్కులక కొరకు పోరాడుతున్న సంస్థ అని అన్నారు. తమ రాజకీయ స్వలాభం కొసం అన్నదమ్ములు వలే కలిసున్న వారిని విడదీయాలని ప్రయత్నం చేస్తే ఐక్యంగా పోరాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భోగిల్ల వెంకటేశ్వర్లు, సోమందుల నాగరాజు, చెవుల చందు, సోమందుల వెంకటేశ్వర్లు, తొగర రమేష్, తలారీ అనిల్, బిందె రమేష్, మైపా అనిల్, తదితరులు పాల్గొన్నారు.




## పిల్లలు తల్లిదండ్రుల గౌరవాన్ని కాపాడాలి



*కారేపల్లి,డిసెంబర్ 22, ప్రభాతవార్త :*
పిల్లలు తల్లిదండ్రుల గౌరవాన్ని కాపాడటం తో పాటు మంచి పేరు తీసుకురావాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలం అన్నారు మండల కేంద్రమైన కారేపల్లి లో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల కారేపల్లి లో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో శ్రీనివాస అయ్యాంగార్ రామానుజన్ జన్మదినోత్సవం సందర్భంగా జాతీయ గణిత గణిత దినోత్సవం ఘనంగా జరిపారు ఈ సందర్భంగా. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ ఆవిష్కరణలు, ఆయన ప్రపంచానికి పరిచయం చేసిన అనంతం గురించి వివరించారు. రామానుజన్ సిద్ధాంతాలు, ఆవిష్కరణలు స్ఫూర్తి గా తీసుకొని మంచిగా చదివి కళాశాల కు, తల్లితండ్రులు కు మంచి పేరు తీసుకోని రావాలని, ఉజ్వాలా భవిష్యత్ సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా గణిత అధ్యాపకులు కర్రి లక్ష్మా నారాయణ ను ఘనంగా సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం ధికారులు మోహన్, జయప్రకాశ్, అధ్యాపకులు మల్లిక, దుర్గాప్రసాద్, వనిత, పార్థుసారధి, రమ, రాంబాబు, యాకయ్య, ఖసీం, బాబురావు, కమిత, కృష్ణవేణి పాషా, సుధీర్, సతీష్ మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా ప్రముఖ వైద్యుడి వివాహం



*కారేపల్లి,డిసెంబర్ 22, ప్రభాతవార్త :*
హైద్రబాద్ లో ఫిజియోథెరఫీ ప్రముఖ వైద్యులలఉ బాదావత్ రవి శిప్రాల వివాహ వేడుకకు కారేపల్లి మండలానికి చెందిన బి.ఆర్.ఎస్ నేతలు శుక్రవారం హాజరై ఆశీర్వదించారు. రవి హైద్రాబాద్ లో 5 ఫిజియోథెరపీ లతో పాటు ఢీల్లీ, పుణె రాష్ట్రలలో కూడా సెంటర్ లను నడుపుతున్నాడు. ఈ కార్యక్రమానికి బి.ఆర్.ఎస్ జిల్లా నాయకులు అజ్మీరా వీరన్న, దారవత్ మంగిలాల్, అజ్మీరా సుక్యా, సిసింద్రీ, రావు, దేవిలాల్, జరుపల నగేష్, ప్రభాకర్ నూతన జంటను ఆశీర్వదించారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండండి

*కామేపల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త :*
ప్రజలు అప్రమత్తంగా ఉండి ముందు జాగ్రత్త చర్యలు తీసుకుని కరోనా మహమ్మారిని తరిమి వేయాలని డాక్టర్ నెల్లూరు చందన, ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు. కామేపల్లి కొమ్మినేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కోవిడ్ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమంలో వారు ప్రసంగించారు. ప్రతి ఒక్కరూ మాస్కులను ధరించాలని, భౌతిక దూరం పాటించాలని అన్నారు. తరచూ చేతులను శుద్ధి చేసుకోవాలని కోరారు. కోవిడ్ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ ఓ సుధారాణి, కార్యదర్శి గుగులోత్ నెహ్రు, ఫీల్డ్ అసిస్టెంట్ మాన్సింగ్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు.

## యూటీఎఫ్ నూతన మండల అధ్యక్షులుగా రాయల

*కల్లూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త*



టిఎస్ యూటిఎఫ్ 2023-2024 నూతన మండల కమిటీను, ఆఫీస్ బేరర్స్‌ను శుక్రవారం ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. అధ్యక్షుల ుగా రాయల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా కోడిశాన విజయ్ కుమార్, ఉపాధ్యక్షు లుగా ఎం. అమర్‌నాథ్, బి. ఇందుప్రియ, కోశాధికారిగా వేముల శ్రీనివాస్, కార్యదర్శులుగా ఏ. రాజు, బి. రాంబాబు, ఏ. శుభాన్, ఆర్. సత్యనారాయణ, జి. వెంకటయ్య, బి. జ్యోతి, మండల ఆడిటర్‌గా జి. సుధీర్‌కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితో పాటు మరో 32 మందిని మండల కమిటీలో ఎన్నుకున్నారు.

## మండలంలో క్రిస్టమస్‌కు ముస్తాబైన చర్చిలు





*కల్లూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని పెద్దకోరుకొండి, కల్లూరుతో పాటు పలు గ్రామాలలో డిసెంబర్ 25 క్రిస్టమస్ పర్వదిన పండుగను పురస్కరించుకుని ఆర్‌సిఎం, సిఎస్ఐ, పలు సంఘాల చర్చిలు రంగు రంగులతో, విద్యుద్దీపాలతో అలంకరించడంతో ధగధగలాడుతున్నాయి. 25వ తేది క్రిస్టమస్ పండుగ సందర్భంగా మండల పరిధిలోని చిన్నకోరుకొండి, పెద్దకోరుకొండి, చెన్నూరు, కల్లూరు, పేరువంచ, ముచ్చవరం, బత్తులపల్లి తదితర గ్రామాలలో ఉన్న చర్చిలు ముస్తాబయ్యాయి. ఈ సందర్భంగా క్రీస్తు ప్రభువు పుట్టుకను కండ్లకు కట్టినట్లుగా చర్చిలలో ప్రదర్శనగా నిలిచారు. చర్చిల ముందు క్రీస్తు ప్రభువు పుట్టుక రీతిని తెలిపే నక్షత్రాన్ని ముందుగానే ప్రదిర్శంచారు. గ్రామాలలో వీధి వీధిన ఇంటింటికి వెళ్ళి మిఠాయిలు పంచుతూ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవులు ఘనంగా క్రిస్మస్ పండుగను జరుపుకునేందుకు సిద్ధమయ్యారు.

## విద్యార్థులు గణితం పట్ల మక్కువ కలిగి ఉండాలి



*కల్లూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త*

విద్యార్థులు గణితం పట్ల మక్కువ కలిగి ఉండాలని ఉపాధ్యాయులు, విద్యార్థులను కోరారు. కల్లూరు మండల పరిధిలోని పలు ఉన్నత పాఠశాలలో రామానుజనం జన్మదినోత్సవం సందర్భంగా గణిత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. నిత్య జీవితంలో ప్రజలకు, మేధావులకు, విద్యార్థులకు ఉపయోగపడుతున్న విధానం పట్ల గణిత ఉపాధ్యాయులు మౌలాలి, శివ, పుల్లారావు, ప్రధానోపాధ్యాయులు షేక్ ఇస్మాయిల్, సుదర్శన్‌రావులు వివరించారు. గణిత సబ్జెక్టులో ప్రావీణ్యత ఉన్నట్లైతే మంచి భవిష్యత్తు లభిస్తుందని దాని ద్వారా ఆదాయం కూడా వస్తుందని పేర్కొన్నారు. విద్యార్థినీ విద్యార్థులు పేరువంచ ఉన్నత పాఠశాల కల్లూరు విజ్ఞాన్ ఉన్నత పాఠశాలలో గణితం యొక్క ప్రాముఖ్యతను తెలుసుకుని విధంగా సులువుగా అర్థం చేసుకునే విధంగా ఆకారాలు తయారు చేసిన యంత్రాలు ఆకృతులను వివరించారు. ఈ సందర్భంగా గణితంలో ప్రావీణ్యతను చూపిస్తున్న విద్యార్థులకు నగదు బహుమతులను అందజేశారు. ఈ ప్రదర్శనలను తహశీల్దార్ పులి సాంబశివుడు, ఎంపిడిఓ రవికుమార్‌లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గణితం ప్రాముఖ్యతపై వ్యాస రచన పోటీలు



*తల్లాడ, డిసెంబర్ 22, ప్రభాతవార్త*

శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని అన్నారుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం విద్యార్థులకు క్విజ్ పోటీలు, నిత్య జీవితంలో గణితం ప్రాముఖ్యత అనే అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రంగోలి రూపంలో ముగ్గులు వేశారు. కార్యక్రమానికి ముందు రామానుజన్ చిత్రపటానికి పూల మాలవేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఎన్. దామోదర్ ప్రసాద్, మాదినేని నరసింహారావు, గణిత ఉపాధ్యాయులు తుమ్మా సునీత, యం. స్వరాజ్యలక్ష్మి, పులి వెంకటేశ్వర్లు, వీరన్న, మురళీకృష్ణ, సుచరిత, శారద, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో ఎన్నికల సందడి

### జేవీఆర్, కిష్టారం ఓసీలో గేట్ మీటింగ్‌లు

### ప్రచారంలో దూసుకెళ్తున్న ఏఐటియుసీ

*సత్తుపల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త:*

కేంద్ర కార్మికశాఖ కమిషన్ సింగరేణిలో ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తేదీ ప్రకారమే రాష్ట్ర గౌరవ హైకోర్టు ఈనెల 27వ తేదీన కార్మికులకు సంస్థలో ఎన్నికలు నిర్వహించాలని తీర్పు ఇవ్వడంతో సింగరేణిలో ఎన్నికల సందడి నెలకొంది. పోలింగ్ తేదీ కేవలం 5 రోజులే ఉండటంతో ఓపెన్ కాస్టు గనులు,భూగర్భ గనులలో కార్మిక సంఘాలు తమ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. తెలంగాణ వ్యాప్తంగా సింగరేణిలో 12 సంఘాలు ఏఐటియుసి, సిఐటియు, ఐ ఎ న్‌టియుసి, హెచ్‌ఎంఎస్, బిఎంఎస్, ఐఎఫ్‌టియు తదితర సంఘాలు 19 ఓపెన్ కాస్టు గనులలో మరియు 24 భూ గర్భ గనులో సింగరేణివ్యాప్తంగా మొత్తం 43 గనులలో దాదాపు 39000 వేల మంది కార్మికులు పని చేస్తున్నారు. వీరందరూ ఈనెల 27న జరిగే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలలో ఓటు వేయనున్నారు. సింగరేణి వ్యాప్తంగా వాస్తవంగా గుర్తింపు కార్మిక సంఘానికి ఎప్పుడో ఎన్నికలు జరగాల్సి ఉండగా, ఏడేళ్ల నుండి సంస్థలో ఎనిక్నలు జరగకుండా తాత్సారం చేస్తూ వస్తున్నారని కార్మిక సంఘాలు పేర్కొంటున్నాయి. పైన తెలిపినటువంటి సంఘాలు సింగరేణి గనులలో తమ ప్రచారాన్ని ఆయా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో గేట్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు పెట్టి తమ సంఘాల వైపు కార్మికులను తిప్పుకునే విధంగా ముమ్మరం చేస్తున్నారు.

**ప్రచారంలో ముందుకు దూసుకెళ్తున్న ఏ ఐటియుసి :**



సింగరేణిలో ఈనెల 27వ తేదీన జరిగే గుర్తింపు కార్మిక సంఘ ఎన్నికలలో ఏఐటియుసిని గెలిపించుకోవాలనే పట్టుదలతో ఆ సంఘం నాయకులు తమ ప్రచారాన్ని ముమ్మరంచేశారు. సత్తుపల్లి జేవీఆర్, కిష్టారం ఓపన్ కాస్టు గనులు మరియు సిహెచ్‌పి కంపెనీలలో సిపిఐ అనుబంధ ఏఐటియుసి గేట్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలతో బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్, ఉపాధ్యక్షులు ధార భీమయ్య, జాయింట్ సెక్రటరీ భరణి, కోశాధికారి సూర్యప్రకాష్‌రావుల ఆధ్వర్యంలో ప్రచారంలో ముందుకు దూసుకెళ్తుంది. ఈ సారి జరిగే ఎన్నికల్లో ఏఐటియుసి సంఘం స్టార్ గుర్తుపై ఓట్లు వేసి గుర్తింపు సంఘంగా సింగరేణిలో నిలవాలని ఈ ఓసీలలో తమ ప్రచారాలు ముమ్మరం చేస్తుంది. స్థానిక నాయకులతో పాటు ఆ సంఘాల రాష్ట్ర నాయకులు జనరల్ సెక్రటరీ మిరియాల రాజ్‌కుమార్‌లతో పాటు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ, మండల సిపిఐ కార్యదర్శి యోబు, రామకృష్ణలను ఏఐటియుసి సంఘం గెలిపించుకోవడానికి తీవ్రంగా కృషి చేస్తున్నారు. గత ప్రభుత్వంలో సింగరేణి కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందని, ప్రభుత్వానికి తొత్తుగా ఉన్న ఆ నాటి టిబిజికెస్ సంఘం కార్మికుల హక్కులను కాలరాసిందని, కార్మికుల పక్షపాతి అయిన ఏఐటియుసి సంఘాన్ని గెలిపించి కార్మికుల హక్కులను కాపాడుకోవాలని ఆ సంఘం నాయకులు కార్మికులను కోరుతున్నారు. గేట్ మీటింగ్ ప్రచారాలలో జేవీఆర్, కిష్టారం ఓసీల ఫిట్ సెక్రటరీలు జి. నర్సింహారావు, కిషోర్, ఆ సంఘం బాధ్యులు కాగితం వెంకటేశ్వర్లు, మోతీలాల్;, అశోక్, మొగిలి రాంమ్మోహన్‌రావు, వీరభద్రు, కృష్ణ, శ్రీను, రవి, అజ్మత్,రాజేశ్వరరావు, సాంబశివరావు, కృష్ణ, శ్రీను పాల్గొన్నారు.




## ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు



*పెనుబల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త*

శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా మండల పరిధిలోని టేకులపల్లి ఆదర్శ పాఠశాల నందు శుక్రవారం అంతర్జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్న చిన్న నాటికలు, నృత్యాలు, పాటల ద్వారా గణితం యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల కె. నాగరాజు రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా సత్కరించారు. గణితాన్ని ఎంత ఇష్టంగా నేర్చుకుంటే జీవితంలో ఎంతటి విజయాలనైనా సాధించవచ్చని తెలిపారు. అలాగే సెమీ క్రిస్మస్ వేడుకలను కూడా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ప్రిన్సిపాల్ కిషోర్, నరసింహారావు, కోటేశ్వరరావు, సత్య కుమారి, ప్రియ, సుధ, దుర్గా భవాని, రఘునందన్‌రెడ్డి, రహమతున్నీసా, దుర్గయ్య, ఇతర ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## క్రీస్తు సంఘంలో మహిళలకు చీరలు పంపిణి



*తల్లాడ, డిసెంబర్ 22, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తల్లాడలో క్రీస్తు సంఘం సేవకుడు బానోత్ భాస్కర్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎంపిటిసి, బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దగ్గుల రఘుపతిరెడ్డి చేతుల మీదుగా శుక్రవారం క్రీస్తు సంఘంలోని పలువురు మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముందుగా సెమీ క్రిస్మస్, నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రఘుపతిరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నాగిరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, ధర్మసోత్ దశరథ్ నాయక్, బానోత్ ప్రసాద్ నాయక్, గంగవరపు దేవ సహాయం, గద్దె వెంకటేశ్వరరావు, నరేష్ కళ్యాణపు, కటికి వెంకటేశ్వరరావు, గద్దె దేవ సహాయం, కొండ సాంబయ్య, ఈరమ్మ, వెంకట లక్ష్మి, నరసమ్మ, అవినాష్, జ్యోతి, నాగ పాల్గొన్నారు.

## నారాయణపురంలో షుగర్ నిర్ధారణ పరీక్షలు

*తల్లాడ, డిసెంబర్ 22, ప్రభాతవార్త*



తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేమిరెడ్డి వెంకట నారాయణరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నారాయణపురంలో శ్రీ కోదండ రాములు ఆలయం ఎదురుగా ఉచిత డయాబెటిస్ (షుగర్) నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా 55 మందికి షుగర్ పరీక్షలు నిర్వహించగా, ఇద్దరు వ్యక్తులకు షుగర్ అధికం ఉందని గుర్తించి గవర్నమెంట్ ఆసుపత్రిలో చికిత్స పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి నరసింహారావు, వేమిరెడ్డి సీతారామిరెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నేరుగా వరి విత్తే విధానంతో అధిక దిగుబడులు సాధించండి

## -కూసుమంచి ఏడిఏ ఎస్.విజయచంద్ర వెల్లడి





*నేలకొండపల్లి, డిసెంబర్ 22 (ప్రభాతవార్త):* నేరుగా వరి విత్తే విధానం వలన రైతులు వ్యవసాయ ఖర్చులు తగ్గించి అధిక దిగుబడిని సాధించవచ్చునని కూసుమంచి ఏడిఏ ఎస్.విజయచంద్ర వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి లోని రైతువేదిక నందు వ్యవసాయశాఖ సహకారంతో పి.ఐ ఫౌండేషన్, గ్రాంట్ తోర్న్టన్ వారు నేరుగా వరి విత్తే వ్యవసాయ విధానం పై రైతులకు శిక్షణా కార్యక్రమంను నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కూసుమంచి ఏడిఏ ఎస్.విజయచంద్ర మాట్లాడుతూ వరి విత్తే విధానం పై తడి పద్దతి, పొడి పద్దతిలో సాగు చేసే విధానంను ఆయన వివరించారు. ఈ పద్దతిలో కలుపు మందు యాజమాన్యం, ఎరువుల యాజమాన్యం, నీటి యాజమాన్యం, సేంద్రియ వ్యవసాయం, నారుమడి యాజమాన్యం, నారుమడిలో ఎరువుల యాజమాన్యం, వరిలో కాలిబాటలు, మొక్కల సాంద్రత, ఆరుతడి పంటల సాగు గురించి ఆయన వివరించారు. వరిలో కొత్త రకాలు, వరి వంగడాలు, విత్తన శుద్ధి, మొలక శాతం గురించి ఆయన రైతులకు వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారిణి దేశబోయిన అరుణకుమారి, వ్యవసాయ విస్తర్ణ అధికారులు ఎం.దుర్గాభవాని, బి.శిరీష, బి.శశిరేఖ, బి.సాయినిఖిల, ఎం.రామకృష్ణ, ఏ.అరవింద్, బి.అవినాష్, ఐ.ఉదయ్‌కిరణ్, పి.ఐ.ఫౌండేషన్ ప్రతినిధులు హర్షదీప్, రేష్మ, రైతులు మన్నె కృష్ణారావు, మైసా శంకర్, బాజా నాగేశ్వరరావు, మన్నె కోటేశ్వరరావు, రావెళ్ళ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రామానుజన్ జన్మదిన వేడుకలు



*కామేపల్లి,డిసెంబర్ 22 , (ప్రభాతవార్త :* కామేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో గణిత శాస్త్రజ్ఞుడు రామానుజన్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బి.జె. విద్యాసాగర్ మాట్లాడుతూ గణిత శాస్త్రంలో రామానుజన్ ప్రయోగాలు యావత్ ప్రపంచానికి ఎంతో మేలు చేశాయని విద్యార్థినీ విద్యార్థులందరూ రామానుజన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని గణితం పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పి.ఓ. కె.వినోద్ బాబు, అధ్యాపకులు రాణి, అనిత, ఎం.శ్రీనివాస్, డి. శ్రీనివాసరావు, డా. ఎస్కె అక్బర్ పాషా, ఎండి రషీద్, లాలయ్య, కౌసర్ సుల్తానా, లైబ్రేరియన్ గోపాలకృష్ణ, ఆఫీస్ సిబ్బంది రాందాస్, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు గణితంపై సులభ పద్దతిలో విద్యాబోధన



*కామేపల్లి,డిసెంబర్ 22, (ప్రభాతవార్త :* విద్యార్థులకు గణితం సబ్జెక్టును సులభ పద్దతిలో బోధించడం జరుగుతుందని వేదిక్ మాథ్స్ ప్రోగ్రాం డైరెక్టర్ బి మురహరి శుక్రవారం పేర్కొన్నారు. కామేపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో సులభ పద్దతిలో గణిత బోధనను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రమేష్ సారథ్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు లెక్కలను సులువైన పద్దతిలో చేయగలగడంపై ప్రత్యేక కార్యక్రమాన్నిఆశ్రమ పాఠశాలలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఏసీఎంవో డి నాగేశ్వరరావు, ఎస్సీ ఆర్‌పి బి బాల, హెచ్‌డబ్ల్యు ఓ బి వసంత, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించిన పోలీసులు



*కామేపల్లి, డిసెంబర్ 22, (ప్రభాతవార్త :* కామేపల్లి మండలం బర్లగూడెం గ్రామ శివారు బుగ్గ వాగు సమీపంలో వ్యవసాయ బావిలో పడి మృతి చెందిన వ్యక్తి మధ్యప్రదేశ్ రాష్ట్రం బాలాఘాట్ జిల్లా ధన్వార్ గ్రామానికి చెందిన సౌన్ సింగ్ (56) గా గుర్తించి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి అట్టి మృతదేహాన్ని వారి కుటుంబీకులకు అప్పగించినట్లు ఎస్సై పి. ప్రవీణ్ కుమార్ శుక్రవారం తెలిపారు. మిర్చి ఏరువేతకు గ్రామస్తులతో పాటు రఘునాథపాలెం మండలం కోటపాడు గ్రామానికి వచ్చి అక్కడి నుండి మద్యం మత్తులో దారి మర్చిపోయి చాలా దూరం నడుచుకుంటూ వెళ్లి చీకట్లో దారి సరిగా కనపడకపోవడంతో ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందినట్లు మృతుని భార్య సుఖియా యాదవ్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా మృతదేహానికి ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం మృతదేహాన్ని వారి కుటుంబీకులకు అప్పగించడం జరిగిందని ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## ఉజ్వల పథకమును సద్వినియోగం చేసుకోండి

*కామేపల్లి,డిసెంబర్ 22, (ప్రభాతవార్త :* ప్రధాన మంత్రి ఉజ్వల యోజన ద్వారా 9.6 కోట్ల మహిళలకు పొగచూరిన కట్టెల పొయ్యి నుంచి విముక్తి కోసం ఎల్పీజీ గ్యాస్ సిలిండర్, స్టవ్ లను కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేయనున్నట్లు బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు జాలె శ్రీను యాదవ్ శుక్రవారం తెలిపారు. మహిళల కష్టాలు తీర్చే ప్రధానమంత్రి పేదలకు ఉజ్వల పథకం ను అందుబాటులో ఉన్న గ్యాస్ ఏజెన్సీ దగ్గరకు వెళ్లి రేషన్ కార్డు, ఆధార్ కార్డు,బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ అందజేస్తే గ్యాస్ ఏజెన్సీ వారు తనిఖీ చేసి అర్హులైన నిరుపేదలకు 15 రోజుల్లో ఉచిత గ్యాస్ అందించడం జరుగుతుందని తెలిపారు. సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



## ఘనంగా రామానుజన్‌జయంతి

*కురవి, డిసెంబర్22,(ప్రభాతవార్త* మండలంలోని సుదనపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు ధరావత్ వెంకన్న మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ చిన్ననాటి నుండి గణితంపై మక్కువ పెంచుకొని గణితంలోఅనేక రకాల మెలుకువలు నేర్చుకున్నాడన్నారు. అతన్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు గణితంపై పట్టు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్‌కుమార్, మాధవరావు, తాతారావు, అంజద్‌పాషా, అశ్వత్‌పాషా, విజయ్, సురేష్, సంధ్యారాణి, పాల్గొన్నారు.




## యువతలో క్రీడాస్ఫూర్తిని పెంచేందుకే కబడ్డీ పోటీలు: కొండపల్లి



*నేలకొండపల్లి, డిసెంబర్ 22 (ప్రభాతవార్త):* గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంచేందుకు కబడ్డీ పోటీలు ఎంతో దోహదపడతాయని బిజెపి కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి వెల్లడించారు. ఖేలో భారత్ కార్యక్రమంలో భాగంగా బిజెపి కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో బోదులబండ గ్రామం నందు నమో కబడ్డీ పేరుతో జిల్లా స్థాయిలో నిర్వహించిన కబడ్డీ పోటీలు విజయవంతంగా ముగిసాయి. శుక్రవారం క్రీడల ముగింపు సమావేశంలో కొండపల్లి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో క్రీడా పోటీలు జరపడం వలన క్రీడాకారుల మధ్య ఐకమత్యం, స్నేహ సంభందాలు పెంపొందుతాయని ఆయన చెప్పారు. క్రీడా పోటీల వలన యువతలో దేహధారుడ్యం పెరుగుతుందని ఆయన చెప్పారు. అనంతరం కబడ్డీ పోటీలలో ప్రథమ స్థానంలో గెలుపొందిన ఖమ్మం టీమ్‌కు రూ.10వేలు నగదును, నమో ట్రోఫిని, ద్వితీయ బహుమతిని బోదులబండ టీమ్‌కు, తృతీయ బహుమతిని గోల్‌తండాటీమ్‌లకు నగదును, ట్రోఫిలను ఆయన అందచేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు చావ కిరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారాములు, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు అనంత ఉపేందర్, బిజెపి మైనార్టీమోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు షేక్.షరీఫుద్దీన్, మండల బిజెపి మైనార్టీమోర్చా అధ్యక్షుడు సయ్యద్ మోహినుద్దీన్, బిజెపి నాయకులు కొమెర ఉపేందర్, అనిల్, గోపి, సురేష్, ఎల్లయ్య, రామకృష్ణ, వినోద్, వేణు, చల్లా మల్లేష్, వినోద్, కాసాని ఉదయ్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



*కామేపల్లి,డిసెంబర్ 22, (ప్రభాతవార్త :* ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో కుడుముల విజయ భాస్కర్ రెడ్డి, డాక్టర్ నెల్లూరు చందన కోరారు కామేపల్లి మండలం కొమ్మినేపల్లి పంచాయతీ పరిధిలోని పండితాపురం గ్రామంలో శుక్రవారం ముమ్మరంగా ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారులకు ఇరువైపులా బ్లీచింగ్ చల్లారు. తొట్లలో నిల్వ ఉన్న నీటిని కూడా తొలగించారు. మంచినీటి వనరులను శుద్ధి చేశారు. పరిశుభ్రత, ప్రగతి అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ప్రగతికి సోపానం అన్నారు. ఆరోగ్యమే అభివృద్ధికి మూలాధారమన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందన్నారు. పరిశుభ్రతను పాటించడం ద్వారా వ్యాధులు ప్రజలకుకూడా చూడవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గుగులోతు నెహ్రూ, సిహెచ్ ఓ సుధారాణి, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, మల్టీ పర్పస్ వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సింగరేణి డే వేడుకలకు సర్వం సిద్ధం





- ముస్తాబైన భద్రాద్రి స్టేడియం
- ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు
- పలు సాంస్కృతిక కార్యక్రమాలు
- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్22:** మణుగూరు ఏరియా పీవీకాలనీ భద్రాద్రి స్టేడియం నందు శనివారం నిర్వహించే సింగరేణి సంస్థ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఏరియా అధికారులు సర్వం సిద్ధం చేశారు. భద్రాద్రి స్టేడియాన్ని సుందరంగా ముస్తాబు చేశారు. ప్రత్యేకంగా టెక్నికల్ ఫుడ్‌కోర్టులు, ప్రైవేటు స్టాల్స్ మొత్తం 35 స్టాల్స్ ఏర్పాటు చేశారు. భద్రాద్రి స్టేడియం మధ్యన ప్రత్యేకంగా విద్యుత్‌లైట్లు పెట్టారు. స్టేడియంకు అక్కడక్కడా చలిమంటలు కూడా ఏర్పాటుచేశారు. మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ ఉదయం 9:00 గంటలకు సింగరేణి జెండాను ఎగురవేసి సింగరేణి సంస్థ ఆవిర్భావదినోత్సవ వేడుకలను ప్రారంభించనున్నారు. అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను ప్రారంభించనున్నారు. సాయంత్రం సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించనున్నారు. అనంతరం దీపాలంకరణ, టగ్గాఫ్‌వార్, రన్నింగ్, సాంస్కృతిక పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేయనున్నారు. అక్కడే ఏరియా ఉత్తమ ఉద్యోగులు, అధికారులను సన్మానించనున్నారు. మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ పర్యవేక్షణలో ఏరియా అధికారులు దగ్గరుండి ఏర్పాట్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిపై రెండో వారధి పనులను వెంటనే ప్రారంభించాలి: కలెక్టర్



**కొత్తగూడెం, డిసెంబర్ 22 – ప్రభాతవార్త:** భద్రాచలం వద్ద గోదా వరిపై రెండో వారధి పనులను తక్షణ మే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. శుక్రవారం ఐడీవోసీలో జాతీయ రహదా రుల ఇంజనీరింగ్ విభాగం అధికారులతో వంతెన నిర్మాణ పనులపై సమీక్షించారు. రానున్న ఫిబ్రవరి నెల వరకు వారధి నిర్మాణ పనులు పూర్తి చేసే విధంగా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచేందుకు అవసరమైన కూలీలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఇటీవల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ వంతెన పనులు పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ యుగంధర్, డీఈ శైలజ పాల్గొన్నారు.

## డీఎస్‌ఆర్‌సి కౌన్సిలర్‌గా సీతారామలక్ష్మి

**ఖమ్మం, ప్రభాతవార్త**



గత కొన్ని సంవత్సరాలుగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీ గా ఉన్న డీఎస్ఆర్సీ కౌన్సిలర్ స్థానాన్ని వైద్యాధికారులు భర్తీ చేశారు. డీఎస్ఆర్సీ కౌన్సిలర్ గా సీతారామలక్ష్మిని నియమించారు. ఈ మేరకు శుక్రవారం ఆమె జాయిన్ అయ్యారు. గత 15 సంవత్సరాలుగా ఇదే ఆసుపత్రిలో ప్రివెన్షన్ ఆఫ్ పేరెంట్ టు చైల్డ్ ట్రాన్స్ మిషన్ (పిపిటిసిటి) కౌన్సిలర్‌గా కొనసాగుతున్న ఆమెను ఈ పోస్టులో తాజా డిప్యూటేషన్‌పై నియమించారు. గత నెలలో సీతారామలక్ష్మిపై ఉద్యోగ నిర్వహణలో కొన్ని లోపాలను ఆరోపిస్తూ గత సూపరిటెండెంట్ బి. వెంకటేశ్వర్లు ఆమెను సాక్స్ ప్రాజెక్టు డైరెక్టర్‌కు సరెండర్ చేశారు. ఈ మేరకు ఆమెపై విచారణ జరిపిన అనంతరం ఆమెను పిపిటిసిటి నుండి ఖాళీగా ఉన్న డీఎస్ఆర్సీపీ కౌన్సిలర్‌గా పూర్తి బాధ్యతలు అప్పగిస్తూ నియమించారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఆమెను ఈ పోస్టులో కొనసాగించాలని ఈ మేరకు సీతారామలక్ష్మిని రిలీవ్ చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ జిల్లా ప్రధాన ఆసుపత్రి మెడికల్ సూపరిటెండెంట్‌కు ఉత్తర్వులు జారీ చేశారు.

## శ్రీదర్శన ఆసుపత్రిని ప్రారంభోత్సవంలో పాల్గొన్న మేయర్, డీసీసీబీ చైర్మన్

**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :** ఖమ్మంలో నూతన శ్రీదర్శన హస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా పూజా కార్యక్రమం ఖమ్మం నగర మేయర్ పూనుకొల్లు నీరజ, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం పాల్గొన్నారు. నూతన హస్పిటల్ యాజమాన్యానికి వారు శుభాకాంక్షలు తెలిపారు పూజా కార్యక్రమం అనంతరం హస్పిటల్ అధినేత డా.రాకేష్ చేతుల మీదుగా వారు బీపీ చెక్ చేయించుకున్నారు. అనంతరం డా.రాకేష్ దంపతులను ఆశీర్వదించారు.

## లే అవుట్ల అనుమతులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్



**ఖమ్మం, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** లే అవుట్ల అనుమతులను నిర్ణీత గడువులోగా, నిబంధనల మేరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి లే అవుట్ అప్రూవల్ కమిటీ సమావేశం నిర్వహించి, ఖమ్మం నగరపాలక సంస్థ, వైరా, మధిర, సత్తుపల్లి మునిసిపాలిటీలు, సుడా పరిధిలో లే అవుట్ల ఆమోదం కొరకై అందిన (23) దరఖాస్తులను పరిశీలించారు. నిబంధనల మేరకు సమర్పించబడిన దరఖాస్తులను కమిటీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో లే అవుట్ల ఆమోదం కొరకు రెవెన్యూ, విద్యుత్, ఇరిగేషన్, రోడ్లు భవనాల, టౌన్ ప్లానింగ్ తదితర అనుబంధ శాఖల నుండి అనుమతులకై సమర్పించిన దరఖాస్తులను ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేసి, స్థల పరిశీలన చేసిన మీదల 21 రోజుల లోపు అనుమతులను జారీచేయాలని, తదనుగుణంగా జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆమోదించడం జరుగుతుందని అన్నారు. గ్రీనరీ కొరకు కేటాయించిన స్థలాన్ని వెంటనే స్వాధీనపర్చుకోని మొక్కలు నాటాలన్నారు. లేఅవుట్ డెవలపర్స్ కూడావ నిబంధనల మేరకు చట్టబద్ధంగా సమగ్ర ప్రణాళికబద్ధంగా ల్యాండ్ డెవలప్మెంట్ పనులు చేపట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.

## బదిలీ వర్కర్ డిజిగ్నేషన్‌ను రద్దు చేయిస్తాం

- అన్ని డిజిగ్నేషన్ల కేడర్ స్కీంలపై సమీక్ష జరిపి మెరుగైన క్యాడర్ స్కీం అమలుకు కృషి
- బీఎంఎస్ నేత మాధవ్‌నాయక్




**కొత్తగూడెం, డిసెంబర్ 22 – ప్రభాతవార్త:** సింగరేని కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ బీఎంఎస్ ఆధ్వర్యంలో కార్పొరేట్ హెడ్డాఫీస్ వద్ద గేట్‌మీటింగ్ నిర్వహించారు. కార్పోరేట్ ఉపాధ్యక్షుడు జీవీ కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏబికేఎంఎస్ కార్యదర్శి, జేబీసీసీఐ మెంబర్ మాధవ్‌నాయక్, యూనియన్ ప్రధాన కార్యదర్శి పవన్‌కుమార్‌లు మాట్లాడుతూ... కోలిండియాలో బదిలీ వర్కర్ డిజిగ్నేషన్‌ను రద్దు చేసి రెండు దశాబ్దాలుగా గడుస్తున్న సింగరేణిలో దాన్ని కొనసాగించడం శోచనీయమని అన్నారు. బీఎంఎస్ గుర్తింపు సంఘం అయిన వెంటనే బదిలీ వర్కర్ డిజిగ్నేషన్‌ను రద్దు చేయించి జనరల్‌మజ్దూర్‌గా నియామాలు చేపిస్తామని అన్నారు. జనరల్ మజ్దూర్ డిజిగ్నేషన్‌ను మార్చి గౌరవ ప్రదమైన డిజిగ్నేషన్ ఇప్పించేలాగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నరేంద్రబాబు, జీవీ కృష్ణారెడినడ, ఊట్ల గణేష్, మొగిలిపాక రవి, భూపతి అప్పారావు, సంగం చందర్, నాగేశ్వరరావు, రాంసింగ్, రాజమౌళి, ఉదయ్‌లు పాల్గొన్నారు.


వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
ఖమ్మం జిల్లా :
తిరుమలాయపాలెం,
కూసుమంచి,
మధిర
మధిర టౌన్
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364